రాయలసీమ ప్రాజెక్టుల గురించి కేంద్ర ఆర్థికమంత్రికి అసెంబ్లీ సభ్యుల విజ్ఞాపన —5 వ పేజీ

ఆంధ్రపత్రిక

వంశధారా ప్రాజెక్టును ప్రణాళికలో చేర్చే యత్నం: శ్రీ సంజీవరెడ్డి హామీ —3 వ పేజీ

THE ANDHRA PATRIKA MADRAS సంపుటం 41 సంచిక 67 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO మంగళవారం 8-6-1954 Reg No M 1118 6 పేజీలు వెల 1 అణా.

318837

విజయవాడ, హైద్రాబాద్, మద్రాస్ స్టేషన్లకు 20 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్లు

ప్రకృతి చల్లనిచూపు చూస్తే జాతీయాదాయాభివృద్ధి

పంచవర్షప్రణాళికవల్ల పదోవంతు సాధ్యమని నింగ్ కమిషన్ ఉపాధ్యక్షుని ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 6 "ప్రకృతి గనుక కాటుణ్యాన్ని చదలక, అనుకూలంగావుంటే, ప్రథమ పంచవర్షప్రణాళిక వల్ల జాతీయ ఆదాయంలో సాధిద్దామనుకున్న 10% అధిక్యమున్నూ, సుసాధ్యం అవుతుంది," అని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి టి కృష్ణమాచారి నేడు ఆలిండియా రేడియోలో మాట్లాడుతూ అన్నారు

ఈ ఉపన్యాసంలో ఆయన ఈ ప్రణాళిక పని సంతృప్తికరంగా జరుగుతున్నదని, ఇందులో నిర్ణయించిన ప్రమాణాలు సుసాధ్యాలవుతాయన్న ఆశ కన్పిస్తున్నదనిగూడా ఆయన చెప్పారు

ఈ ప్రణాళికను అమలు జరపడం మొదలుపెట్టిన దగ్గరనుంచి దేశంయొక్క ఆర్థికస్థితి బాగుపడుతూ వచ్చింది వ్యవసాయపంటల విషయంలో ఆహారధాన్యాలు, ప్రత్తి మొదలైన జాతిని నిర్ణయించిన ప్రమాణాలను దాటాయి గా పారిశ్రామిక విషయంలో ఇంకా జరగవలసింది చాలా కన్పిస్తున్నది అన్నారు

పరిశ్రమల రంగంలోను, విద్యుత్పత్తి కార్యక్రమాల్లోను పని సంతృప్తికరంగా కొనసాగుతోంది ఇది క్రమంగా అభివృద్ధి చెందుతున్నాయి ప్రస్తుతం వున్న లెక్కలను బాటిని బట్టి, ఈ అన్నింటివల్ల జాతీయ ఆదాయం పెరిగిందా లేదా అని ఆరాతీసి, ఇంత పెరిగింది అని చెప్పడం కష్టమే అయినా, 1952 53 కన్నా 1953 54 లో ఈ ఆదాయం పెరిగిందని మాత్రం మూడాజాటీగా చెప్పవచ్చు ఇక ఈ ప్రణాళిక పూర్తిగా అమలు జరిగిన వాడు అందులో నిర్ణయించిన ప్రకారం ఈ ఆదాయంలో 10% కనపడితీరుతుంది

గడిచిన మూడు సంవత్సరాల్లోను పరిపాలనా యంత్రాంగాలన్నీ పునర్వ్యవస్థీకరింపబడ్డాయి బాటిల్లోలో పాలు తొలగింపబడినాయి శ్రేయోరాజ్యంలో ప్రజల అవసరాలనుగూర్చి తగిన విధంగా వ్యవహరించడానికి అనుకూల విధంగా ఈవ్యవస్థలు పక్షికరింపబడుతున్నాయి పోతే యిక జాతీయ విస్తరణ పథకాలు ప్రస్తుతం 50 వేల గ్రామాల్లో అమలుజరపబడుతున్నాయి ఇవి ఆయా గ్రామాల్లో అమలు జరుగుకూవుంటే, ఆ చుట్టుప్రక్కల్లోవున్న గ్రామాల్లో గూడా సైతన్యంకల్గి, ఈ కార్యక్రమంపట్ల ఆసక్తి ఎక్కువ కాకున్నది ఈ ప్రణాళిక అమలు జరిగే లోపల ఏవం విధమైన కార్యక్రమం ఇండియా ½ వంతు భాగంలో వ్యాప్తిని పొందుతుందని, రెండో పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి దేశం అంతటా ఈ కార్యక్రమం అమలు జరిగి పోతుందని ఆశిస్తున్నాను ఈ ప్రణాళిక విషయంలో ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవాలి ప్రణాళిక అంటే, ఆ అయిదు సంవత్సరాల కాలంలోను ఏదో ప్రాజెక్టులు అవ్వే మాత్రం కట్టి, వూరుకోవడం కాదు ప్రజలు ముందుకువచ్చి తమై ఒక సదనిన నిర్మాణ మహోద్యమంలో ఉద్యోగితులు కావడం అదే దీని అర్థం

ఈ ప్రణాళికను అమలు జరపడానికి జరిగిన మూడు పిండ్లలోను 945 కోట్ల రూపాయలు ఖర్చయింది ఇందులో 1951 52 లో 262 కోట్లు 1952 53 లో 271 కోట్లు 1953-54 లో 412 కోట్లు ఖర్చు అయినట్లు 1954 55 లో ఈప్రణాళికలోని కార్యక్రమాల నిర్వహణార్థం 555 కోట్లదాకా బడ్జెట్ అంచనాలు చేసివున్నట్లు, ఆయన వ్యక్తంచేశారు మొదట రెండు సంవత్సరాలలో ఖర్చు కొంచెం మితంగా జరిగినా, మూడో సంవత్సరం ప్రారంభం అయిన దగ్గరనుంచి పని, పనికి అయ్యే ఖర్చుగూడా తోడుగా పెరుగుతున్నట్లున్నా ఈ అభివృద్ధి ఇట్లాగే కొనసాగితే 1954-55 లో 745 కోట్ల దాకాగూడా ఖర్చుపెట్టి ప్రణాళిక ఖర్చు క్రిందనిరయించుకున్న 2244 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి, అనుకున్న ఆన్ని కార్యక్రమాలను సుఖగా అమలు జరపగల్గుతామని శ్రీ కృష్ణమాచారి అన్నారు

ఆదిలో ఈ ప్రణాళికను అమలుజరపడానికి 1800కోట్లు ఖర్చుపెడతామని అందరూ పేరు ఆతర్వాత కొన్ని కార్యక్రమాలను పెంచి దాన్ని 1952 లో 20 69 కోట్లు గా మార్చారు దేశంలో నిరుద్యోగ సమస్యా పరిష్కారం నిమిత్తం అయిన కార్యక్రమాలను అమలు జరపడానికి మరో 175 కోట్లు ఖర్చుపెడదామని ఈ మధ్య అనుకున్నారు ఈ విధంగా ప్రథమ పంచవర్ష ప్రణాళిక క్రింద అనుకున్న ఖర్చు 2244 కోట్ల దాకా తేలింది.

భారతప్రభుత్వ నిర్ణయం: బ్రాడ్‌కాస్టింగ్, సమాచారశాఖమంత్రి డా॥ కేస్కర్ వివరణ

అహమ్మదాబాద్‌లో 50 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్‌కు ప్రారంభోత్సవం

అహమదాబాద్, జూన్ 6 విజయవాడ, హైదరాబాద్, మద్రాసు, ఇందూర్, జైపూర్, ఢిల్లీ, పాటియాలా, త్రివేంద్రంలలో 20 కిలోవాట్ల మీడియం రేడియో ట్రాన్స్‌మిటర్లను నెలకొల్పటానికి భారత ప్రభుత్వం నిశ్చయించిందని కేంద్ర బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి డా॥ బి వి కేస్కర్ నేడు చెల్లడించారు

50 కిలోవాట్ల మీడియంవేవ్ ట్రాన్స్‌మీటర్లు ఈ ఏడాదిలోపల బెంగుళూరు జలంధర్ లక్నోలలో నెలకొల్పబడతవని కటక్‌లో వది కిలోవాట్ల ట్రాన్స్‌మీటరునూ హీనాలో 5 కిలోవాట్ల ట్రాన్స్‌మీటరును నెలకొల్పుతామని కేస్కర్ తెలియజేశారు

నేడు అహమదాబాద్ దగ్గర బసేజా అనే చోట 50 కిలోవాట్లహైపవర్ మీడియంవేవ్ ట్రాన్స్ మిటర్‌కు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ అంశాలు చెల్లడించారు ఇంతకుముందు అహమదాబాద్, బరోడాలలో ఉన్న చిన్న ట్రాన్స్‌మిటర్‌లకు బదులు ఈ కొత్త ట్రాన్స్‌మిటర్ ఇంక నుంచీ పని చేస్తుంది, దేశంలో నెలకొల్పబడుతున్న హైపవర్ మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్లలో ఇది మూడవది

మీడియంవేవ్ స్టేషన్లకే ప్రాధాన్యత

డా॥ కేస్కర్ ఇంకా ఈ కింది అంశాలు తెలియజేశారు:

"ప్రభుత్వం ఇప్పుడు మీడియం వేవ్ స్టేషన్లకే ప్రాధాన్యత ఇస్తున్నది మీడియం వేవ్ ప్రసారం షార్ట్ వేవ్ ప్రసారమంతి దూరానికి వినబడవప్పటికీ, వినిపించినంతదూరంలోనూ చాలా స్పష్టంగా హెచ్చుతగ్గులు లేకుండా వినిపిస్తుందని రేడియో నిపుణులు చెబుతున్నారు అంతేకాదు మీడియం వేవ్ ప్రసార కార్యక్రమాలను చౌకరకం రేడియో పెట్టెలతోగూడా సుస్పష్టంగా వినవచ్చును చౌక రేడియోలతోనే ప్రజల అవసరం తీర్చాలంటే, మీడియం వేవ్ ప్రసారమే అత్యుత్తమ మార్గం

ఈ కొత్త అహమదాబాద్ కేంద్రం వల్ల దేశంలో అనేక ప్రాంతాలవాళ్లు గుజరాత్, మహారాష్ట్రాల సంస్కృతిని గురించి తెలుసుకునే వీలు ఏర్పడుతున్నది ఈ ప్రాంత ప్రజలు దీనిని తమ సొంతంగా భావించి అభివృద్ధికి తోడ్పడాలి

మన రేడియో ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు విదేశీయులకు ఎంతమాత్రం తీసిపోరు వీరు దేశంలో స్టేషన్‌లను నెలకొల్పటంలో చూపుతున్న సామర్థ్యం చాలాప్రశంసనీయం గావుంది మీడియం వేవ్ ప్రసారానికే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నప్పటికీ కొన్ని హైపవరు షార్టువేవ్ కేంద్రాలనుకూడా ప్రభుత్వము నెలకొల్పుతునే ఉన్నది"

కేంద్ర ఆర్థిక డిప్యూటిమంత్రి ఎం సి షా ఈఉత్సవానికి అధ్యక్షతవహించారు పట్టణప్రజలకు పత్రికలెట్లాగో పల్లెటిప్రజలకు రేడియోలు అట్లా ఉపయోగిస్తవని ఆయన అన్నారు రేడియో ప్రజలకు విషయబోధన చేయటమే కాక, సంస్కృతికి దోహదం చేస్తుందని ఆయన అన్నారు ప్రభుత్వం రూరల్, కమ్యూనిటీ సెట్లను ప్రోత్సహించాలని అన్నారు

ప్రాఫ్ కమిటీ ఉత్తమ నివేదిక

ఆంధ్ర వాణిజ్యమండలి అధ్యక్షుని ప్రకటన

మదరాసు, జూన్ 7: ఆంధ్ర వాణిజ్య సంఘాధ్యక్షుడు శ్రీ జే వి సోమయాజులుగారు ప్రాఫ్‌కమిటీ నివేదిక గురించియీవిధంగా అభిప్రాయం ప్రకటిస్తున్నారు

ఇండియా రిజర్వు బ్యాంకివారు శ్రీ వి డి ప్రాఫ్‌గారి అధ్యక్షతనను నియమించిన నిపుణుల కమిటీ ఉత్తమమైన నివేదికను వెలువరచియున్నది దానిని ప్రభుత్వము ప్రజలూ కూడా బాగా ఆలోచించదగి యున్నది పైపేటు వ్యాపారస్థుల పారిశ్రామికాభివృద్ధికి అనుగుణ్యమైన చిన్న చిన్న పెట్టుబడులకు వలయు ధనాన్ని ఆకర్షించటానికి గల ప్రతిబంధకాలు తొలగించుటకు అవసరమైన మార్గములను కమిటీ సూచించియున్నది

కార్మికులకు పారితోషికములు వారి ఉత్పత్తి పెరుగుదలకు మించకూడదని కమిటీ చేసిన సిఫార్సు సవ్యంగా ఉంటున్నది డిపాజిటు భీమాపద్ధతి ఉండాలనే సూచన అందరూ ఆమోదింపతగినదే భీమాచట్టం సెక్షన్ 27 (ఎ) సవరింపబడాలనే సూచన వల్ల భీమాకంపెనీలు పైపేటు పెట్టుబడులకు ధనము ఎక్కువగా ప్రత్యేకించుటకు సాధ్యమౌతుంది

పైపేటు పెట్టుబడులనుండి పారిశ్రామికాభివృద్ధి దేశంలో బాగా వృద్ధి కావాలంటే కొంతకాలం వరకైనా పరిశ్రమలను జాతీయంచేసే ఉద్దేశ్యం ప్రభుత్వం మానుకోగలదనే విశ్వాసం ప్రజలకు కలగడం అవసరం ఈలాంటి విషయాలను గురించి కమిటీవారు అనేక ప్రయోజనములైన సూచనలు చేసియున్నారు

మద్రాసు హైకోర్టు

మదరాసు, జూన్ 7 మదరాసు హైకోర్టు సెలవులలో జూన్ 1 నుండి న్యా॥ రాజగోపాలన్‌గారు సెలవులో జస్టిస్‌గా న్యా॥ రామస్వామి బదులు వ్యవహరిస్తారు

సాంఘిక సంక్షేమ సలహాసంఘ స్థాపన

ఆంధ్రప్రభుత్వనిర్ణయం ముఖ్యమంత్రిప్రకటన

కర్నూలు, జూన్ 7: రాష్ట్రంలోని సంఘసేవా కార్యక్రమాలను బలపర్చి, అభివృద్ధిపర్చి, విస్తృతంచేసే చర్యలకు సహాయపడటానికి వీలుగా కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు పద్ధతిలో ఒకరాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహాదార్ల సంస్థను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం నిర్ణయించింది

ముఖ్యమంత్రి టి ప్రకాశం పంతులుగారు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నిన్న కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీమతి దుర్గాబాయితో జరిపిన చర్చల ఫలితంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు

కేంద్రబోర్డు చైర్మన్‌తో సంప్రదించిన మీదట, రాష్ట్రసంస్థ అధ్యక్షుని రాష్ట్రప్రభుత్వం నామినేటు చేస్తుందనీ, వల్లురు సభ్యులను రాష్ట్రప్రభుత్వం, మరో వల్లురుసభ్యులను కేంద్రబోర్డు నామినేట్ చేస్తుంది

ఈ ఏడాది ఆగస్టులో రాష్ట్రంలో ప్రారంభించబడే 17 సంక్షేమ విస్తరణ ప్రణాళికలను ఈ సంస్థ ప్రధానంగా అమ్మాయి కీ చేయవలసి ఉంటుంది

ప్రకాశంగారుమాట్లాడుతూ రాష్ట్రసంస్థ స్వరూపంలో అనధికారులుకే తావు హెచ్చుగా ఇవ్వటానికి ఆమోదించటం జరిగిందన్నారు;

మహిళాపిల్లల సంక్షేమ, శిశుసంరక్షణ, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో స్త్రీలు హెచ్చుగా పాల్గొనటంవల్ల, రాష్ట్రసంస్థలో కార్యకర్తలకే ఎక్కువ ప్రాతినిధ్యం కలిగించబడుతుందన్నారు

ఈసంస్థ అటు కేంద్రబోర్డుకు, ఇటు రాష్ట్రంలోని స్వచ్ఛంద సంఘసేవా సంస్థలకు మధ్య సన్నిహితత్వాన్ని నెలకొల్పటానికి ప్రయత్నిస్తుందన్నారు

ఆంధ్ర మహిళాసభ కార్యదర్శి శ్రీమతి చెన్నుఘంటమ్మగారిని రాష్ట్రసంస్థ అధ్యక్షురాలుగా ఎన్నుకోటానికి శ్రీమతి దుర్గాబాయ్ గారు ఆమోదించారన్నారు

రాష్ట్రప్రభుత్వం శ్రీమతులు కడప రామసుబ్బమ్మ, తిమ్మాకొటమ్మారెడ్డి, డా॥ బి వటరాజన్, (అభివృద్ధి శాఖ మినిస్టర్, హోమ్‌శాఖ అడిషనల్ కార్యదర్శి), శ్రీమతి జమునాబాయ్‌గారలను నామినేటు చేసిందనీ, కేంద్ర బోర్డు, శ్రీమతులు బి బుచ్చి కృష్ణమ్మ, దమయంతి, ఎన్ వెంకటసుబ్బారావుసతి, ఎన్ రాఘవరావుగార్లను నామినేటు చేసిందనీ తెలిపారు

రాష్ట్రసాంఘిక సంక్షేమ సంస్థ ఏర్పాటు దృష్ట్యా, రాష్ట్రమహిళా సంక్షేమ సలహాదారుల సంస్థ రద్దు చేయబడుతుందన్నారు

ఉస్మానియా విశ్వవిద్యాలయభవిష్యత్తు

సెనేట్, కౌన్సిల్ సభ్యుల నిర్ణయం

హైద్రాబాదు జూను 7 ఉస్మానియా విశ్వకళాపరిషత్తును కేంద్రానికి అప్పగింతపెట్టటం హిందీ యూనివర్సిటీగా మార్చటం సమస్యను రాష్ట్రాల పునర్నిర్మాణంపై తుదినిర్ణయాలు జరిగేవరకూ, ప్రభుత్వం వాయిదా వెయ్యాలని కోరుతూ ఇవాళ ఉస్మానియా విశ్వకళాపరిషత్తు సెనేట్, అకడమిక్ కౌన్సిల్ సంయుక్త సమావేశం తీర్మానించింది తీర్మానానికి అనుకూలంగా 32 ఓట్లు, ప్రతికూలంగా 29 ఓట్లు వచ్చాయి

ఆంధ్ర, మహారాష్ట్ర, కర్నాటకలు ఉన్నత విద్యాసంస్థలు దెబ్బతినిపోగలవని తీర్మానంలో పేర్కొనబడింది

పబ్లిక్ వర్క్స్ మంత్రి డాక్టర్ మేల్ ఖోట్ తీర్మానాన్ని బలపరిచారు హైద్రాబాదు శాసనసభ స్పీకర్ కే ఎస్ వైద్యనాథ్‌గారు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటుచేశారు

128 మంది సభ్యులలో 83 మంది హాజరైనారు వారిలో 31 మంది తటస్థంగా ఉన్నారు బహిరంగ ఓటింగ్ జరిగింది

దేశముఖ్, దంపతులు కడపకు ఆగమనం

కడప జూను 7: కేంద్ర ఆర్థికమంత్రి సి డి దేశముఖ్, కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ గారలు ఈ మధ్యాహ్నం కర్నూలు నుంచి ఇక్కడకు వచ్చారు ట్రావెలర్సు బంగళాదగ్గర మునిసిపల్ కౌన్సిల్ మహమ్మద్ రహీంతుల్లా, శ్రీమతి వీరాస్వామిగారలు స్వాగతమిచ్చారు.

ఇక్కడ మకాం చేస్తున్న రాష్ట్రవ్యవసాయమంత్రి తిమ్మారెడ్డిగారు మర్యాదలాంఛనంగా వారిని కలుసుకున్నారు స్థానిక శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు వారిని కలుసుకున్నారు

జిల్లా వ్యవసాయసంఘం, రైతుల తరఫున వై తుళ్ళేశ్వరరెడ్డిగారు మెమొరాండమును అందజేస్తూ తుంగభద్ర హైలెవల్ కాలువనూ, గండికోట ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని కోరారు

అగ్నేయాసియాకు అమెరికా పంపే సేనలు

5 రాజ్యాల సభలో సూచన

వాషింగ్టన్, జూను 6: అగ్నేయాసియాలో అవాంతర పరిస్థితివస్తే తాను పంపగల సాయుధ బలాలను గురించి అమెరికా నేడు బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లకు తెలియజేసిందని అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది

అమెరికా ప్రస్తుతం అనుసరిస్తున్న నూతన రక్షణ విధానంవల్ల భూసైన్య బలం 20 డివిజన్ల నుంచి 17 డివిజన్లకు తగ్గించబడుతున్నది అయితే, ఇండోచైనాలో జోక్యం కలిగించుకునేందుకు కానీ, అగ్నేయాసియా ఒప్పందానికి మద్దత్తు ఇవ్వటానికిగానీ అవసరమైతే ఈ 'కొత్త విధానం' మళ్లీ మార్పుచెందుతుందని తెలుస్తున్నది జెనీవాసమావేశం విఫలమయితే ఈచర్య జరగవచ్చునని భావించబడుతున్నది

తాము ఆసియాకు సేనల్ని పంపాలంటే యావత్తు వ్యూహాన్నీ మార్చుకోవలసి వుంటుందని బ్రిటనూ నిర్బంధపేకరణ సైనికులను విదేశాలకు పంపేందుకు వీలుగా తమ రాజ్యాంగాన్నే సవరించవలసి వుంటుందనీ ఫ్రాన్సూ చెప్పినదని తెలుస్తున్నది

ఇండోచైనాలో ఫ్రెంచి విమానదాడులు

జూన్ 6 టోంకింగ్ డెల్టా దక్షిణ భాగంలోనూ, పశ్చిమ ప్రాంతంలోను కూడా హానోయ్‌మీదకు నడుస్తున్న వీట్మిన్ బలాలపై ఫ్రెంచి విమానాలు నేడు తీవ్రంగా దాడి చేస్తున్నవని ప్రకటించబడ్డవి

జెనీవా, జూన్ 6 ఇండోచైనా సమస్యా పరిష్కారానికి ఇక్కడతీవ్ర కృషి జరుపుతున్న భారత ప్రతినిధి వి కె కృష్ణమీనన్ నేడు ఫ్రెంచి విదేశాంగమంత్రి బీడోల్టును కలుసుకుని ఆ విషయమై సంప్రదింపులు జరిపారు

అస్ట్రేలియా విదేశాంగ మంత్రి కేసీ పాల్బోర్న్‌నుంచి జెనీవాలోటప్పుడు ప్రధాని నెహ్రూ జరిపులాఖాన్‌లతో సంప్రదింపులు జరుపుతారని తెలుస్తున్నది

ఇండోచైనా యుద్ధవిరమణ

కొలంబోరాజ్యాలకు ఫ్రాన్స్ సమ్మతి

జెనీవా, జూన్ 7 ఇండోచైనా యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘంలో ఇండియా, ఇండోనీషియా, బర్మా, సింహళం, పాకిస్తాన్‌లు ఉండేందుకు ఫ్రాన్సు అంగీకరిస్తుందని బీడోల్టు నేడు మూలటోవ్‌కు తెలియజేయ గలరని తెలియవచ్చింది ఈదేశాల సభ్యత్వానికి బ్రిటను, అమెరికా ఫ్రాన్సులు మూడూ అంగీకరిస్తున్నవని ఆయన చెప్పగలరట

పర్యవేక్షణసంఘ కర్తవ్యాలను గురించి జెనీవాసభ చేసే నిర్ణయాలు తమకు వచ్చితే, అందులో పనిచేయటానికి తమకొట్టి అభ్యంతరమూలేదని ఈదేశాలు ఇంతకుముందే సూచించి ఉన్నవి

నిరాశ అనవసరం

అస్ట్రేలియా విదేశాంగమంత్రి కేసీ నేడు మెల్బోర్న్‌లో విలేఖరులతో మాట్లాడుతూ జెనీవాసభ ఇండోచైనా సమస్యను పరిష్కరించలేదన్న నిరాశ అవసరం అని ఉద్ఘాటించారు

ఫ్రెంచి ఇండియా సమస్యపై తిరిగి సమాలోచనలు ప్రారంభమయే అవకాశం

—ఢిల్లీ వర్గాల భావన

న్యూఢిల్లీ, జూన్ 7: ఇండియాలో ఫ్రెంచివలసలను శాంతియుతంగా ఇండియాకు ఒప్పగించే విషయమై ఇరు ప్రభుత్వాలమధ్య జరిగిన సంప్రతింపులు విఫలమైనప్పటికీ, త్వరలోనే ఈ సంప్రతింపులు మళ్ళీ ప్రారంభమయ్యే అవకాశాలున్నవని అధికారవర్గాల వారు సూచిస్తున్నారు

అయితే ఈసారి సంప్రతింపులు జరిగే విధానంగాని, ఎక్కడజరిగేదిగాని ఏ అధికారుల ద్వారా జరిగేది ఇంకా తెలియరాలేదు

పారిస్‌లో సంప్రతింపులు జరిపిన విదేశాంగశాఖ కార్యదర్శి ఆర్ కె నెహ్రూ జూన్ 9 న ఢిల్లీ వచ్చేస్తారని భావించబడుతున్నది

ఢిల్లీలోని ఫ్రెంచి రాయబారి మెస్సు శనివారంనాడు ప్రధాని నెహ్రూను కలుసుకొని మాట్లాడారు

మంచు మనిషికై అన్వేషణ

బ్రిటిష్ ప్రయత్న వైఫల్యం

కాట్మండూ, జూన్ 6 ఎవరెస్టుప్రాంతాల్లో కనిపిస్తుందని చెప్పబడే 'మంచు మనిషి'ని అన్వేషించటానికి ఎవరెస్టు పర్వతశ్రేణిలో ప్రయత్నాలు జరుపుతున్న బ్రిటిషుబృందం నిరాశచేసుకుని శుక్రవారంనాడు కాట్మండూ తిరిగి వచ్చింది

18 మొదలు 20 వేల అడుగుల ఎత్తుగల ఆ ప్రాంతంలో ఇప్పుడు వర్షాకాలం వచ్చినందువల్ల, వీళ్లు విలవలేకపోయినారు

ఈ జట్టులో ఉన్న ఏకైక భారతీయ సభ్యుడు డా॥ విశ్వాస్ కలకత్తా జంతుప్రదర్శనశాలకోసం, ఇంతకుముందు తెలియని 92 రకాల హిమాలయప్రాంత పక్షులను సేకరించారు

గోదావరి గట్లు

ఉపముఖ్యమంత్రికి రాజమండ్రి చైర్మన్ విజ్ఞప్తి

రాజమండ్రి, జూన్ 6 రాష్ట్రోపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కారులో ఐయలేరి కర్నూలు వెడుతూ నిన్న సాయంకాలం యిక్కడికి వచ్చారు రాజమండ్రి మున్సిపల్ చైర్మన్ డా॥ ఎ బి నాగేశ్వర్రావుగారు ఉపముఖ్యమంత్రిని కలుసుకొని గోదావరి కట్టను బలపర్చి, ముందు రానున్న వరదల్లో గండ్లు పడకుండా కాపాడవలసిన అవశ్యకతను గురించి విన్నవించారు

గోదావరి కట్టలను బలపర్చ వలసిన అవసరంరాష్ట్రప్రభుత్వం గుర్తించిందని, త్వరలోనే చీఫ్ ఇంజనీరువచ్చి, గోదావరి వరద నివారణ సంఘ సభ్యులలో ఒకరగు రాజమండ్రి చైర్మన్‌తో సంప్రదించి, మరమ్మతుల విషయం చూస్తారని ఉపముఖ్యమంత్రి తెలియజేశారు

మున్సిపల్ చైర్మన్ల సమావేశం

నెల్లూరు, జూన్ 6 స్థానిక సంస్థల పరిపాలనా శాఖామంత్రి శ్రీ పి తిమ్మారెడ్డిగారు జూన్ 18 నుంచి, మున్సిపల్ చైర్మన్‌ల సమావేశం ఏర్పాటు చేసుకొనడానికి అనుమతించారని, సమావేశానికి అందరూ తప్పకుండా రావాలని కార్యక్రమ వివరాలు తరువాత అందచేయబడునని కన్వీనరు శ్రీ ఎ సి సుబ్బారెడ్డిగారు (నెల్లూరు మున్సిపల్ చైర్మన్) తెలుపుతున్నారు.

గుంటూరుకు వెళ్లే హైకోర్టు సిబ్బందికి 3 నెలల జీతం అడ్వాన్సు

—స్పెషల్ ఆఫీసర్‌కు అభ్యర్థన?

మద్రాసు, జూన్ 7: ఆంధ్ర హైకోర్టు ఏర్పాటు విషయాలను గూర్చి ప్రభుత్వంవారి ఉత్తర్వు రెప్పుడు వచ్చేదీ స్పష్టంగా చెప్పలేమనీ, ఎప్పుడైనా రావచ్చునని, హైకోర్టు ఏర్పాటుల తనిఖీకి 10 వ తేదీన బయలుదేరి గుంటూరు వెడుతున్నానని ఆంధ్ర హైకోర్టు ప్రత్యేక ఉద్యోగి కోకా సుబ్బారావుగారు నేడు పత్రికా ప్రతినిధులకు చెప్పారు

జూన్ 15 నుంచి ఆంధ్ర హైకోర్టు సిబ్బంది, రికార్డులు తరలింపు ప్రారంభం కాగలదని సుబ్బారావుగారు అన్నారు హైకోర్టు సిబ్బంది ప్రత్యేకోద్యోగికి ఒక వివరణ పత్రాన్ని పంపిస్తూ తమకు గుంటూరులో తగు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయించవలసినదనీ మూడు నెలల జీతం అడ్వాన్సుగా ఇవ్వించవలసినదిగాను అర్థించినటుల తెలుస్తోంది వారు పాసు భూతితో ఆలోచించగలమని చెప్పినటులగూడా తెలుస్తోంది

ఆంధ్ర హైకోర్టుకు సంబంధించి చెప్పదగిన పుస్తకాలు గ్రంథాలయానికి వచ్చేటటుల లేదనీ, ఒక మూలే న్యాయమూర్తి గ్రంథాలయాన్ని హైకోర్టుకు కొనదలచినటుల అభిజ్ఞవరాలద్వారా తెలుస్తోంది. ఆంధ్ర హైకోర్టుకు న్యాయమూర్తుల కీలాల తప్ప చెప్పదగిన కుర్చీలు, టేబిలు ఆంధ్రవాటాకు వచ్చే సూచన కనిపించడంలేదనీ, చాలా భాగం కొత్తగా అమర్చుకొనే ఏర్పాటులే జరుగుతున్నటులగూడా అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తోంది

ప్రస్తుతం ఉన్న హైకోర్టు సిబ్బందిలో దాదాపు 60 మంది మాత్రం తెనుగువారు ఉన్నారనీ, వారుగాక వెంటనే అవసరమైన సుఖసౌకర్యాలను తీసుకొనడానికి ఏర్పాట్లుగూడా జరిగినవని తెలుస్తోంది.

హైకోర్టు అడ్వొకేట్సు సంఘ కార్యదర్శి కొమరాజు కృష్ణమూర్తిగారుగూడా 10 వ తేదీన అడ్వొకేట్ల ఏర్పాట్లగూర్చి పరిశీలించడానికి గుంటూరు వెడుతున్నారు.

బెంగాలులో మలేరియా ఉధృతం: ఏడాదికి దాదాపు 43 కోట్ల నష్టం

కలకత్తా, జూన్ 6 పశ్చిమ బెంగాల్‌రాష్ట్రంలో మలిజ్వరంవల్ల సంభవించిన మరణాలవల్లనూ, ప్రజల జీవనస్తువులు ఉడిగిపోవటంవల్లనూ ఏడాదికి 43 కోట్ల రూపాయల నష్టం వస్తున్నదని ఆరోగ్యమంత్రి డా॥ ఎ డి ముఖర్జీ నేడిక్కడ చెల్లడించారు

పశ్చిమ బెంగాల్ జనాభా రెండున్నర కోట్లలో 30 లక్షలు మినహా, మిగిలిన వారంతా మలేరియా ప్రాంతాల్లో నివసిస్తున్నారు మలేరియా నివారణ జాతీయ కార్యక్రమంకింద 73 72 000 ఖర్చులో 16 కంట్రోలు యూనిట్లు నెలకొల్పబడ్డవి మరి ఆరు నెలకొల్పబడతవి మొత్తానికి ఆస్పత్రుల్లో మలేరియా రోగుల సంఖ్య మాత్రం తగ్గుతున్నది 1947 లో వెయ్యికి 95 7 మలేరియా రోగులు ఉండగా, 1953 లో 56 5 కి తగ్గింది

పశ్చిమ బెంగాల్‌లో ఏటా 60 వేల పౌండ్ల క్వయినా ఉత్పత్తి అవుతుంది ఇందులో 40 వేల పౌండ్ల నిలవకేటాయించుకుంటుంది అని ఆయన చెప్పారు

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ జ్యేష్ఠ శు॥ అష్టమి 1954 సం॥ జూన్ 8 మంగళవారం సం॥ అష్టమి రా 8-36 పూర్వ 20 20 వ రా 4-18 ల

శు॥ నవమి జూన్ 9 బుధవారం బు॥నవమి పూర్తి ఉ॥ 22-54 శేషర్వ్యం 6-4 వ

ఆంధ్రపత్రిక

ఒడలెరయని యొకనరిందిన పరవశ
యత్రిపుమను తన మనమ బుక్క కగు జా
తొరుంతక నవిపేక్షుమునికి నరాయణము
పరమదర్శన తమములెల్లన్ (మహాభారతము)

శ్రీ జయ సం॥ జ్యేష్ఠ శు॥అష్టమి
మంగళవారం

విద్యా సంస్కరణలు

ప్రాథమిక విద్య మొదలు, విశ్వకళాపరిషత్తు విద్యవరకూ ప్రతిశ్రేణిలోనూ విద్యావిధానాన్ని సంస్కరించడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి రాష్ట్రీయప్రభుత్వాలు విద్యా విధాన విచారణసంఘాలను నియమించినవి ఈ సంఘాలు విచారణలు జరిపి నివేదికలను సిద్ధంచేసినవి రాష్ట్రీయ ప్రభుత్వాలు కొన్ని విచారణసంఘాల సిఫార్సులను ప్రతిపాదనలను అమలు జరిపినవి ప్రభుత్వాల మార్పుతో బాటు కొన్ని రాష్ట్రాల్లో విద్యావిధానాలు కూడా మారిపోతున్నవి విద్యా విధానాలు పాలకుల అభిమాన దురభిమానాలకు, అధికారుల చిద్విలాసాలకు అతీతంగా వుండాలి వర్తమాన విద్యావిధానాన్ని సవరించేముందు, క్రొత్తసంస్కరణలను అమలు జరిపేముందు, అమలు జరిగిన సంస్కరణలను రద్దుచేసేముందు సమగ్రమైన విచారణ జరగడం అవసరం అట్టి విచారణను రాజకీయజ్ఞులచేగాక, విద్యావేత్తల ద్వారా జరిపించాలి ప్రస్తుతం ముఖ్యంగా మద్రాసు, మైసూరు, ఆంధ్ర రాష్ట్రాల్లో విద్యావిధానాన్ని సంస్కరించడానికి తరచు ప్రయత్నాలు జరుగుచున్నవి మద్రాసు, ఆంధ్రరాష్ట్రాల్లో గతసంవత్సరం అమలుకువచ్చిన సంస్కరణలను రద్దుచేయడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి మద్రాసురాష్ట్రంలో ఈరద్దు కార్యక్రమం ప్రారంభమైనది

తరచు విద్యావిధానాన్ని సవరించడంవల్ల విద్యార్థులు ఎట్టి కష్టనిష్ఠురాలకు లోనుకావలసివస్తున్నదో ఈ సవరణలను, సంస్కరణలను సంకల్పించినవారు గ్రహించినట్లు కన్పించదు ప్రాథమిక విద్యావిధానాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్రీయ, కేంద్ర ప్రభుత్వాలు కట్టుబడియున్నవి సెకెండరీ విద్య పూర్తి అయ్యే నాటికి విద్యార్థులు ఒక వృత్తియందు ప్రావీణ్యమును గాకున్ననూ, నైపుణ్యమును సంపాదించి ఆ వృత్తిని అవలంబించగల శక్తిని పొందేటట్లు చేయడమె ప్రాథమిక విద్యలక్ష్యము ఈ లక్ష్యాన్ని వీలైనంత శీఘ్రంగా సాధించడానికి అనుకూలంగా అవిభక్త మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం నూత్న విద్యావిధానాన్ని ప్రవేశపెట్టింది ఈ విద్యావిధానం ఎలా అమలు జరుగుచున్నదీ విచారించి సవ్రముఖ విద్యావేత్తలు ఈ నూత్న విధానాన్ని ప్రశంసించారు కేంద్ర విద్యాసలహా సంఘంవారన్నూ ఈ నూత్న విద్యావిధానాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ అమలు జరిపి ఫలితాలను పరిశీలించడం అవసరమని సూచించారు అయినప్పటికీ మద్రాసు, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధానాన్ని రద్దుచేయడానికి నిశ్చయించుకున్నవి మద్రాసు ప్రభుత్వం తదనుగుణంగా చర్యలు తీసుకున్నది ఆంధ్ర ప్రభుత్వం అట్టి దర్యలను తీసుకోవలసియున్నది మదరాసు ప్రభుత్వం వలెనె ఆంధ్ర ప్రభుత్వం కూడా నూత్న విధానాన్ని రద్దుచేసి పెనుకటి విధానాన్నే అమలుజరుపుతుందో లేక రెంటికీ మధ్యగా మరొక విధానాన్ని అమలుచేస్తుందో చూడవలసియున్నది ఆంధ్ర మద్రాసు రాష్ట్రాల్లో విద్యా విధానం ఇలా వుండగా మైసూరులో ముఖ్యమంత్రి హనుమంతయ్యగారు అధ్యక్షుడుగా ఏర్పడిన సంఘం తీవ్రమైన సవరణలను ప్రతిపాదించింది ఈ సంఘం నివేదికను మైసూరు శాసనసభ ఆమోదించి వేయడం గూడా జరిగింది మైసూరు సంస్కరణలలో ఆంధ్ర, మదరాసు ప్రభుత్వాలు చూపిన తొందరపాటు కన్పించదు అయితే సెకెండరీ యూనివర్సిటీ విద్యలకు మధ్యస్థంగా వుంటున్న ఇంటర్మీడియేట్ తరగతిని ఎత్తివేయడంవల్ల డిగ్రీ కోర్సు కాలపరిమితిని రెండేండ్లనుంచి మూడేండ్లకు పెంచవలసిన అవసరం వుంటుందేమో సెకెండరీవిద్య రెండవ దశలో ఆంగ్ల భాషయందు విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి కావలసిన ప్రవేశం లభిస్తుందా అన్న ముఖ్య విషయాలపై హనుమంతయ్యకమిటీవారు తగినంత శ్రద్ధచూపినట్లు లేదు కళాశాల తరగతులను ఇప్పటి నాల్గు సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాలకు తగ్గించాలనే ప్రతిపాదన చాలా కాలంగా అతి కారుణ్య, విద్యావేత్తల ద్వారా జరిపించాలి ప్రస్తుతం ముఖ్యంగా మద్రాసు, మైసూరు, ఆంధ్ర రాష్ట్రాల్లో విద్యావిధానాన్ని సంస్కరించడానికి తరచు ప్రయత్నాలు జరుగుచున్నవి మద్రాసు, ఆంధ్రరాష్ట్రాల్లో గతసంవత్సరం అమలుకువచ్చిన సంస్కరణలను రద్దుచేయడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి మద్రాసురాష్ట్రంలో ఈరద్దు కార్యక్రమం ప్రారంభమైనది

అయితే విద్యార్థుల వేతనముల విషయంలో హనుమంతయ్యకమిటీ వారు ప్రవేశపెట్టిన మార్పులవల్ల ఉన్నత విద్యాభ్యసనఖర్చు పెరగగలదు సాధ్యమైనంత వరకు ఇప్పటి వేతనాలను తగ్గించడానికి ప్రయత్నం చేయవలసియుండగా, వీరి వేతనాల హెచ్చింపును సూచించడం సమర్థనీయంగాదు ఇతరంగా మైసూరు విద్యా సంస్కరణల అమలును మాత్రం ప్రత్యేక శ్రద్ధతో గమనించవలసియున్నది ఈ నూత్న విధానం ఫలప్రదమై సెకెండరీవిద్య దశలోనే విద్యార్థులు వృత్తి విద్యలందు ప్రవేశమును పొందకల్గిన ఉన్నత వృత్తివిద్యను బోధించే కాలవరిమితిని తగ్గించి వృత్తి విద్యాభ్యసనకు అయ్యే ఖర్చునుకూడా తగ్గించి హెచ్చునుంది ఈఉన్నత వృత్తివిద్యల సభ్యసించడానికి అవకాశం ఏర్పడగలదు

హనుమంతయ్యగారి కమిటీ సిఫార్సులలో అత్యంత ఆక్షేపణీయమైనదీ, ఏ విధంగాను సమర్థింపతగనిదీ ప్రాంతీయ భాషా పాఠశాలలను ఎత్తివేయాలన్న సిఫార్సు, మైసూరు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఆంధ్రులు అధిక సంఖ్యాకులుగ వున్నారు మాతృభాషద్వారా విద్యాబోధన జరగాలనే సూత్రాన్ని అందరూ అంగీకరించియున్నారు గనుక ఆ ప్రాంతాల్లో విద్యాబోధన తెలుగు భాషలోనే జరగడం అవసరం ప్రత్యేక పాఠశాలలను ఏర్పరచిన మాతృభాష ద్వారా విద్యాబోధన సులభము కాగలదు ఎంతకాలంగానో వుంటున్న ఈ కన్నడేతర భాషా పాఠశాలలను ఇప్పుడు రద్దుచేయడం ఏమాత్రం సబబుగా లేదు ఇందువల్ల అనేకమంది తెనుగు ఎల్లలకు మాతృభాష ద్వారా విద్యను అభ్యసించే అవకాశం లేకుండా పోతుంది రాష్ట్రశాసనసభ ఇతర సిఫార్సులతోబాటు ఈ సిఫార్సునూ ఆమోదించి యున్నప్పటికినీ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను అమలు జరపడాన్ని కొంత కాలం వాయిదావేసి వుండడం అవసరం

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు

శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ సూచన

కర్నూలు, జూన్ 6. గ్రామాలలో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో పని చేయటానికి కావలసిన సంతగా మహిళా కార్యకర్తలు లభ్యం కావటం లేదనీ దంపతులను పెళ్ళికాని స్త్రీలను చేర్చుకుంటే ఈ సమస్య పరిష్కారం కాగలదని తాము ఆశిస్తున్నామనీ కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్‌గారు సాంఘిక సంక్షేమ కార్యకర్తల సమావేశంలో ఇవాళ ఉదయం మాట్లాడుతూ అన్నారు

కర్నూలు సాంఘిక సంక్షేమ కార్యకర్తల సమావేశం ఉదయం రెడ్‌క్రాస్ మాతృసంరక్షణ కేంద్రంలో జరిగింది రెడ్‌క్రాస్ జిల్లాశాఖ కార్యదర్శి డి ఎస్ బాబూరావుగారు స్వాగత మిచ్చారు మహిళా సంక్షేమ కార్యకర్తల తరఫున శ్రీమతి లక్ష్మణగారు స్వాగత మిచ్చారు

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ కోటి రెడ్డి, శ్రీ రామసుబ్బయ్య, శ్రీమతి మోపర్తి, జమునాబాయి, జ్యోతిశాఖ కార్యదర్శి బి సి హెచ్ నారాయణమూర్తి, మేజర్ రాజమన్నార్‌గార్లు హాజరైనారు

శ్రీమతి దుర్గాబాయ్‌గారు సమాజ విశాఖ ప్రాజెక్టులు, జాతీయవిస్తరణ సేవా కేంద్రాలలో జరిగే కృషిని గురించి మాట్లాడుతూ ఆశించినంత కృతికరంగా లేదనీ, దీనికి కార్యక్రమాల ప్లానింగ్ లోగల లోపమే కారణమనీ, అవసరమైన శిక్షితులైన వ్యక్తులు కూడా లభ్యం కావటంలేదనీ, అందువల్ల అభివృద్ధి కార్యక్రమాల విజయవంతం కావటానికి అవసరమైన వ్యక్తులను శిక్షణగరిపే ఏర్పాట్లకు ప్లానింగ్ కమిషన్ ప్రణాళికను రూపొందించాలనీ పేర్కొన్నారు

సంఘసేవ ఇండియా కొత్తదంటూ, సాంఘిక సంక్షేమభావం కొడమూపకముందే ఇండియాలో పదేళ్ల సాంఘిక సంక్షేమసంస్థలు పని చేస్తున్నాయనీ, స్వతంత్రంరాగానే, ప్రజ దీని అవసరాన్ని గుర్తించి కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డును ఏర్పరచిందనీ, ప్రథమ పంచవర్ష ప్రణాళికలో 4 కోట్ల రూపాయల ఖర్చు కేటాయించబడిందనీ ఈ ప్రణాళికలో విద్య, పిల్లల అభివృద్ధి అంగవిహీనుల పునరావాస ఏర్పాట్లు మూడా పరతంత్ర కేంద్రాలు వంటివి ఉన్నాయనీ వివరించారు

అభివృద్ధి, సాంఘికసంక్షేమ ప్రణాళికలలో సమకూరభావన పెంపొందగలదని ఆశిస్తున్నామన్నారు

శ్రీమతి వెంకటేశమ్మగారి వందన సమర్పణతో సభముగిసింది

భాషారాష్ట్రాలకు బొంబై వర్తకుల విముఖత

బొంబాయి, జూన్ 7 ప్రస్తుతం దేశాన్ని భాషారాష్ట్రాలుగా విభజించట మన్నది యుక్తంకాదని భారతీయ వర్తకమండలి (బొంబాయి) కేంద్ర మండలి నేడిక్కడ తీర్మానించింది దానివల్ల పరిపాలనా వ్యవస్థ దెబ్బతిని జాతీయాభివృద్ధి పథకాలు కుంటుపడగలవనీ జాతీయైక్యత భగ్నం కాగలదనీ ఆ తీర్మానం హెచ్చరించింది.

గతఏడాదిబ్యాంకులస్థితి: వాటివ్యాపారం

రిజర్వుబ్యాంకు సమీక్ష

బొంబాయి జూన్ 6 ఇండియాలో బ్యాంకింగు వ్యాపారం 1953 నాటికి తిరిగి మామూలు స్థితిల్లోపడినట్లు, అప్పటి నుంచి ఈ వ్యవహారం అట్లాగే సాగుతున్నట్లు రిజర్వుబ్యాంకువారు దేశంలో బ్యాంకులు, బ్యాంకుల వ్యాపారాన్ని గురించి నేడు జారీ చేసిన వార్షిక నివేదికలో వ్యక్తం చేశారు

బ్యాంకింగు వ్యాపారం 1951లో పరాకాష్ఠనాయిని అందుకుంది ఇందుకు కొరియాయుద్ధంవల్ల ఏర్పడ్డ ముమ్మరం చాలావరకు కారణం అని చెప్పవచ్చు 1952 నుంచి ఈ బ్యాంకులు తమ వ్యాపారాన్ని 1951లో ఇండియాప్రభుత్వం ప్రకటించిన ద్రవ్య విధానానికి అనుకూలంగా సర్దుబాటు చేసుకోగల్గాయి 1953లో ఈ సర్దుబాటు పూర్తి అయి జయప్రదంగా నిర్వహించింది అని వీరు తమనివేదికలో వెల్లడిచేశారు దేశంలో ఆర్థిక వ్యవస్థంగాలకు బ్యాంకుల పరపతికి మధ్య సవ్యమైన సంబంధాలు గూడా 1953 లో ఏర్పడాయి వ్యాపారం ఉత్పత్తి ధరలు ఇవి అన్నీ ఉన్నతంగానే వున్నా, బ్యాంకులలో అప్పులు పుట్టుకోవడం అన్నది హద్దులల్లో వుండి, అడిగిన అప్పులు ఏమేరో తీర్చబ్యాంకులు సమకూర్చ గల్గడానికి వీలుకల్గింది ఈ సంబంధం ఇటు వున్నందువల్ల 1953 సంవత్సరంలో ఈబ్యాంకులు 10 కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చాయి 1952 లో అయితే 61 కోట్లు 1951 లో 118 కోట్లు ఇవ్వవలసి వచ్చింది

1953 58 సంవత్సరంలో బ్యాంకుల పరపతి నిరుటికన్న 86 కోట్ల తక్కువ వ్యాప్తిని చూపించింది 1952 లో 1951 లోని ఇదిమరీ ఎక్కువగావుంది ఈవిధంగా వ్యాపారం ముమ్మరంగా వుండేసమయంలో పరపతి వ్యాప్తికన్నగ్గుతున్నందువల్ల, సీజనల్ అవసరాలకు కింద ఇస్తున్న డబ్బు వ్యాపారంలో కన్నా ఇతరత్రా ఎక్కువతున్నదన్న విశ్వాసం బలపడుతున్నది

పోతే ఋణప్రదానం విషయంలో బ్యాంకులు ఎట్టి ఇరకాటములకుగాని లోనుకావలసిన అవసరం గూడా లేదు ఎందుచేతనంటే వీటికి ఇందునిమిత్తం రిజర్వుబ్యాంకు అప్పులు ఇస్తున్నది రెండుసంవత్సరాల క్రిందట రిజర్వుబ్యాంకువారు తమ ఓపెన్ మార్కెట్టు విధానాలను కొత్తపుంతల్లో పెట్టినప్పటి దగ్గరనుంచి, బ్యాంకులు వ్యాపారపు ముమ్మరం సీజనులో రిజర్వుబ్యాంకు దగ్గరనుంచి తమ ఆర్థిక పోషణకుత్తను పెంచుకోవానికి అప్పులు తీసుకోవడం పరిపాటి చేసుకున్నాయి అందువల్ల రిజర్వు బ్యాంకు మధ్య, తక్కిన బ్యాంకుల మధ్య సంబంధాలు పెరిగి, ఒకరిని ఒకరు పరిగా అర్థంచేసుకోవానికి మంచి పొదుకోలం ఏర్పడింది

ఇక బ్యాంకుల్లో డిపాజిట్ల విషయం 1952 లో అన్ని బ్యాంకుల్లోను కలిపి 81 కోట్ల చొప్పున ఈ డిపాజిట్ల ధనం వుంది ఈ సంవత్సరం అది మరో 8 కోట్లు పెరిగింది ఇందులో టైమ్ డిపాజిట్లు 12 కోటు పెరిగాయి డిమాండ్ డిపాజిట్లు 4 కోట్లుతగ్గాయి ఇండియా విభజన జరిగినప్పుడు ఈ డిపాజిట్లు పెరుగడల ఆగిపోయింది 1952 లో గూడా ఇది కొంచెం తగ్గాయి ఇప్పుడు ఈ సంవత్సరం ఇది ఇట్లు పెరగడం చూస్తే, ఈ తగ్గుదల తగ్గిపోయినట్లు కనిపిస్తున్నది అదికాక ఈ డిపాజిట్ల పెరుగుదలలోగూడా ఒక విశేషం వుంది ఈ డిపాజిట్లు ఇండియన్ షెడ్యూల్డు బ్యాంకుల్లో 17 కోట్ల తక్కువగా పెరిగాయి ఎక్స్చేంజి బ్యాంకుల్లో 9 కోట్లు తగ్గాయి 1952 లో ఈ ఎక్స్చేంజి బ్యాంకుల్లో డిపాజిట్లు 10 కోట్లు పెరగడం 1952 లో 40 లక్షలు మాత్రమే పెరగడం గమనింపదగిన విషయం ఇండియన్ షెడ్యూల్డు బ్యాంకులలో అటుగాక, ఈ డిపాజిట్ ధనం క్రమక్రమంగా పెరుగుతూ వచ్చింది

యుద్ధానంతరం కొన్ని కొన్ని బ్యాంకులు తమ బ్రాంచి కార్యాలయాలను మూసివేస్తూ వచ్చాయి ఆ మూసివేయడం ఇప్పుడు గూడా తగ్గలేదు 1958 లో గూడా 26 ఆఫీసులు మూసివేశారు అయితే ఇవి షెడ్యూల్డు బ్యాంకులు కావటం ఆఫీసులు కావడం 1958 లో బ్యాంకుల ఆదాయంగూడా పెరిగింది దాదాపు 18 పెద్ద పెద్ద బ్యాంకుల లాభనష్టాల లాకాలను పరీక్షచేయగా, ఈ లాభం 80 లక్షలు పెరిగినట్లు కన్పించింది యీ బ్యాంకుల మొత్తం లాభం ఈ 1953 లో 28 కోట్ల 60 లక్షలు

రిజర్వుబ్యాంకు యీ బ్యాంకులను సూర్చి తనిఖీని ఎట్లా సాగిస్తున్నది, ఎన్ని బ్యాంకులను తనిఖీ చేసిందిగూడా ఇందులో వివరించబడింది ఈ సంవత్సరం 154 బ్యాంకులు తనిఖీ చేశారు వీటతో 1954 మార్చిసెల చివరకు 251 బ్యాంకులను తనిఖీ చేయడం పూర్తి అయింది అంటే దాదాపుగా అన్ని షెడ్యూల్డు బ్యాంకులను, నాన్ షెడ్యూల్డు బ్యాంకులను ఒక్కసారి తనిఖీ చేయడం పూర్తి అయింది.

సాలీనా దుబారా ఖర్చుకు దారితీసే కాందిశీక ఆస్థులు

వేలంవేయించి పరిహార నిధిలో కలపడానికి ప్రభుత్వనిర్ణయం

శ్రీనగర్, జూన్ 6 మరమ్మతులు రూపేణా సాలీనా అయ్యేఖర్చు మరీ ఎక్కువగా ఉంటే కాందిశీక ఆస్థులను వేలం వేయించడానికి ఇండియాప్రభుత్వం నిశ్చయించింది ఈ వేలపాటలో అందరితోపాటు నిర్వాసులు కూడా పాల్గొనవచ్చును ఈ ఆస్థులు వేలంవేయగా వచ్చేసొమ్మని కాందిశీకుల నష్టపరిహార నిధిలో కలిపివేస్తారు

పైవిధంగా వేలంవేయదగిన ఆస్థులు ఇండియాలో మూడువాటాలున్నవేలున్నాయని అంచనాలవల్ల తెలుస్తుంది

కేంద్ర పునరావాసశాఖ కార్యదర్శులూ, కస్టోడియనులూ ఇవాళ ఇక్కడ జరిపిన సమావేశంలో పైవిషయాలు వెల్లడించబడినవి ఈ రెండు గోష్ఠులు జరుగనున్న ఈ సమావేశానికి 18 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు పునరావాస శాఖ మంత్రి అజిత్ ప్రసాద్ జైన్ నేడు దీన్ని ప్రారంభించారు

వేలం వెయ్యాలనీ కేంద్రప్రభుత్వం నిర్ణయించింది కాని, అది ఇంతవరకూ అమలు జరుగ లేదు

కాందిశీక ఆస్థి నిర్వహణాధికారాన్ని పరిహారనిధి పథకంలో కలిపివేస్తే, ఆస్థులన్నిటినీ సమీకరించి అతి త్వరితగతిలో పరిహార నిధినికూడా పెట్టవచ్చునని నేటి సమావేశంలో పాలుపంచుకున్నారు అభిప్రాయపడ్డారు

ఇంతవరకూ సేకరించిన లెక్కల ప్రకారం కాందిశీక ఆస్థి నివరాలు ఈ క్రిందివిధంగా ఉన్నవి

పట్టణాలలో గృహాలు 27000ఉన్నాయి పట్టణాలలో ఇళ్లు కట్టే స్థలాలు 86,000 ఉన్నాయి పరిశ్రమలు 1500, పంటభూములు 60 లక్షల ఎకరాలు గ్రామ ప్రాంతాలలో ఇళ్లూ తదితర ఆస్థులు 75 వేలూ ఉన్నాయి

కాందిశీకులకు కేటాయించ ఇళ్లపై అద్దెల బకాయిలే మూడు కాలువకోట్ల రూపాయలకు పైగా ఉన్నదట

ఈ బకాయిలు త్వరగా వసూలుచేసి నిధికి చేర్చవలసిందని కస్టోడియనులను ఈ సమావేశంలో కోరడం జరిగింది

కాందిశీక కేంద్రాలలో నిరుద్యోగం, డబ్బు ఇబ్బందులు తగ్గుముఖం పట్టినవనానికి తగినసమర్థాలు లేవు చర్చించబడినవి

ఈ ఏటికీ, పైఏటికీ కలిపి నిరుద్యోగ నివారణ నిమిత్తం ఖర్చు చేయవానికి 8 కోట్ల రూపాయలను కేంద్రం మంజూరు చేసినదని ప్రభుత్వ పునరావాస శాఖ సలహాదారు మెహర్ చంద్ వెల్లడించారు

కాందిశీక కేంద్రాలలో కట్టు బిట్టమైన పద్ధతులలో పరీక్షలను ఏర్పాటు చేసే నిమిత్తం ఒక పాంశీక నిపుణుడిని ప్రభుత్వం నియమించబోతున్నది

పునరావాస మంత్రి అజిత్ ప్రసాద్ జైన్ ప్రసంగిస్తూ ఆస్థులలో తగాయిదాలలో ఉన్న వాటినీ, లేని వాటినీ విడదీసి, తగాయిదాలు త్వరగా పరిష్కరింపజేసి పరిహారనిధి త్వరితగతి పరచమని కస్టోడియనులనూ కార్యదర్శులనూ కోరారు

ప్రతి కాందిశీకుడూ పాకిస్థాన్‌లో వదలి వచ్చిన ఆస్తికి తగిన నిష్పత్తి ప్రకారం ఇక్కడి పరిహారాలు ఇవ్వబడుతవని ఆయన అన్నారు

'ఆంగ్లో ఇండియన్ అనడం అనుచితం'

పండిట్ పంత్ ఉద్ఘాటన

నైనిటాల్, జూన్ 6 దేశంలో ఒక సమస్యనికి చెందిన ప్రజలను ఆంగ్లోఇండియన్ లనే పేరుపెట్టి పిలవడం గర్హ్యమని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి పండిట్ గోవింద వల్లభపంత్ ఇవాళ అన్నారు

స్థానిక షెర్‌వుడ్ కాలేజి వార్షికోత్సవాల ప్రారంభిస్తూ ఇండియాలాంటి శేయోరాజ్యంలో కులమతం అనే పేర్లతో కృత్రిమ భేదాలకుతావులేదని ఆయన ఉద్ఘాటించారు

ప్రతి మానవుడూ మానవుడుగా జన్మించినందువల్ల పొందే అర్హతవల్ల తన ప్రభుత్వమండి తానున్న సమాజం నుండి గౌరవాదరాలనూ, పొందాలనీ పండిట్ పంత్ నొక్కి చెప్పారు

ఆంగ్లో ఇండియన్ పాఠశాల అనే పేర వ్యవహరించబడే ఈపాఠశాలల పట్ల తనకు ఎట్టి ద్వేషమూ లేదనీ, సేవ పరిస్థితులు మార్పును గూర్చి దేశానికి నిర్విరామంగా సేవ చేయాలని మాత్రం తాను కోరుతానని ఆయన అన్నారు.

'కర్నూలువద్ద తుంగభద్రపై రోడ్‌బ్రిడ్జి నిర్మాణానికి ఆర్థిక పరిస్థితి అడ్డురాదు'

మున్సిపల్ కౌన్సిల్ స్వాగత సభలో ఆర్థికమంత్రి దేశముఖ్ హామీ

కర్నూలు, జూన్ 6. "దక్షిణభారత చరిత్రలో కర్నూలు నగరానికి చరిత్రాత్మక ప్రాధాన్యం కలదని తెలుసు ఈ నగరానికి రావటంతో మరింత అది ధృవపడింది చరిత్రాత్మక ప్రాధాన్యానికి తోడు రాజ్యాంగరీత్యా హోదా పెరిగింది ఈ నగరానికి వచ్చిన ఈ గౌరవానికి కర్నూలు తగినదేనటట్లు ఏర్పాట్లు జరుగుతున్నాయి ఇక, తుంగభద్రపై రోడ్డు - బ్రిడ్జి నిర్మాణం సూత్రప్రాయంగా ఆమోదించబడింది స్థలనిర్ణయం జరగవలసివుంది ట్రాన్స్‌పోర్టుశాఖవారు, నిపుణుల సంఘంతో దర్శించి అంతిమనిర్ణయం చేస్తారు ఆర్థికపరిస్థితుల దృష్ట్యానే రోడ్డు-బ్రిడ్జి నిర్మాణాన్ని వ్యతిరేకించటం జరుగదు ఇక్కడ రేడియోస్టేషన్ ఏర్పాటు అవసరమని సమాచారశాఖా మంత్రి భావించే పక్షంలో, నేను అందుకు అడ్డుతగలను" అని ఇవాళ సాయంత్రం కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ ఏర్పాటుచేసిన పౌరసన్మాన సందర్భంలో స్వాగతపత్రానికి సమాధానమిస్తూ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ ఉద్ఘాటించారు

కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌గారు సమాధానమిస్తూ పంచవర్ష ప్రణాళికలో పట్టణ మంచి నీటి సరఫరా సమస్యకు పదికోట్లు కేటాయించబడిందనీ ఇంతవరకు ఆ పదుపాయాన్ని వినియోగించుకోవడం జరగలేదనీ మునిసిపాలిటీలు సరాసరి ప్లానింగ్ కమిషన్‌కు విజ్ఞప్తులు చేస్తున్నాయనీ, నేరుగా వాటికి సహాయం చేయటానికి ప్లానింగ్ కమిషన్‌కు వీలుకాదనీ రాష్ట్రప్రభుత్వాల ద్వారానే అవని జరగాలనీ వివరించారు

ప్లానింగ్ కమిషన్ జాతీయాదాయాన్ని వృద్ధిచేయటానికి ఎట్టి పర్యలు తీసుకోవాలో నిర్ణయించాలనీ, రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైన కొంతకాలానికి ఆంధ్రరాష్ట్రం ఏర్పడటంవల్ల, రేడియో స్టేషన్ నిర్మాణానికి స్థానంలభించలేదనీ, తమతోటి మంత్రియైన సమాచార శాఖామంత్రి ఇక్కడ రేడియో స్టేషన్ అవసరమని భావిస్తే, తాను అడ్డుతగలనని సూచించారు

కర్నూలులో విమానాశ్రయ స్థాపన విషయం ప్రస్తావిస్తూ రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఈ విషయం నివేదించి ఉంటుందని తాను భావిస్తున్నానని, అలా జరిగి ఉండని పక్షంలో, అది కార్యరూపంలోకి వస్తుందని తాను అనుకోనని సూచించారు

దేశాభ్యున్నతిని గురించి మాటలాడుతూ మంత్రుల బాధ్యత వ్యక్తిగతమైనదికాదనీ, మంచి చెడుసలను సమంగా పంచుకోవలసిందేనని, ఆర్థిక పరిస్థితుల వ్యవహారం క్లిష్టంగా జరిగితే ఆ గౌరవం ఒక్క మనిషి దేవటం న్యాయంకాదనీ, మంత్రివర్గానిదే ఆ గౌరవం అనీ, ప్రణాళికను జీవనపరిమాణాన్ని పెంపొందించటానికి తాను ఉద్దేశించామని అన్నారు

ఉత్పత్తి, వినియోగంమీద మొత్తం జాతీయ ఆదాయం ఆధారపడి ఉంటుందనీ, కొన్ని ఉన్న రాష్ట్రాలలోకూడా దేశీయ ఆర్థిక పరిస్థితుల అభివృద్ధికి జాతీయాదాయంలో నూటికి 25 వంతులు వచ్చించటం జరుగుతున్నదనీ, ఇండియాలో నూటికి 5 నుంచి 7 వంతుల దేశ ఆర్థికాభివృద్ధికి ఖర్చుచేయటం జరుగుతున్నదనీ, ఇండియా పేద దేశం కావటమే దీనికి కారణమనీ, అందువల్లనే, ప్లానింగ్ కమిషన్ జాతీయాదాయాన్ని ఇనోధికంగా పెంపు చేయటానికి తోడుపడుచ్చే ప్రణాళికలను నిర్మించాలనీ, 25 ఏళ్లలో ప్రణాళికలు విజయవంతంగా కొనసాగితే జాతీయాదాయం రెట్టింపు అవుతుందనీ, అప్పుడు ఇండియా నూటికి 20 వంతుల దేశాభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపెట్ట వీలవుతుందనీ శ్రీ దేశ్‌ముఖ్ విపులీకరించారు ఇతరదేశాలతో పోల్చిచూస్తే, ఈ పాతికేళ్ల వ్యవధి అంత చెప్పకోదగ్గది కాదన్నారు.

ఇప్పట్లో నూటికి పది వంతులకు మించి మనం ఖర్చుచేయలేకపోవచ్చునీ, విశేష దృష్టిలో పెట్టుకొని మనం ప్రణాళికను నిర్మించుకోవాలనీ, మన దేశం కాదనీ - నిరంతర అంగబలం ఉన్నదనీ, దేశాన్ని కొంతవరకు పారిశ్రామికవంతం చేయాలనీ, అందుకు విదేశీ ఎక్స్‌చేంజిని సాధించాలనీ దేశంలో కొంత సామ్యతను మాత్రమే తన్నులయింపులో సంపాదించగలుగుతామనీ, అది మన అవసరాలకు చాలదనీ, కొనుగోలుశక్తి పెరిగితే ధరలు పెరగటం, మన వస్తువులను విదేశాలలో అమ్మలేమనీ దానివల్ల విదేశీ మారకం లభించదనీ, ఇండియాకు తన ప్రణాళికల అమలుకు ట్రిబిదేశీ సహాయం లభించదని భావించాలనీ, దాని మీద మనం తన ప్రణాళికలకు రూపు కోవాలనీ పేర్కొన్నారు ప్రథమ పంచవర్షప్రణాళిక ప్రారంభంలో 70 కోట్ల లోటుఉంటే, 100 కోట్లకు, ఇప్పుడు 200 కోట్లకు పెంచటం జరిగిందనీ, దేశమంతా ఆయా ప్రాంతాల అవసరాలను స్వయంగా తెలుసుకోటానికి పర్యటిస్తున్నామనీ, సాయపడాలనే ఆదుర్దాలో తత్తరపాటు పడితే లక్ష్యాన్ని ప్రమాదం వాటిల్లవచ్చునీ, దేశాభివృద్ధికి తాము కృషి చేస్తున్నామనీ అన్నారు

శ్రీమతి దుర్గాబాయ్ సమాధానం

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సమాధానమిస్తూ పట్టణాలకు మంచినీటి సదుపాయాలను చేయటంలో మునిసిపాలిటీలు వహించవలసిన పాత్రను గురించి నొక్కి వక్కాణించారు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు పాటుపడే కార్యకర్తలు ఇవాళ ఎదుర్కొంటున్న సమస్యలను గురించి మాట్లాడుతూ, ఇవి ఇంకా పరిష్కరించబడలేదనీ, రెండుస్థలాలు సూచించబడటంవల్ల, ఏ స్థలం నిర్ణయించాలనే ప్రశ్న కలిగిందనీ, ట్రాన్స్‌పోర్టు శాఖ, సాంకేతిక నిపుణులు కలిసి సంప్రదించి తుది నిర్ణయం చేస్తారనీ, ఒక స్థలంలో కట్టవలసివస్తే ఖర్చు హెచ్చిగా, ఆర్థిక మంత్రిగా తాను ఏ విధంగా ఆర్థిక పరిస్థితుల కారణంగానే వ్యతిరేకించటం జరగదనీ వివరించారు

కర్నూలులో రేడియో స్టేషన్ నిర్మించాలన్న కోరికకు సమాధానంగా ఇండియాలో రేడియో స్టేషనులు లేని రాష్ట్రాలు ఉన్నాయనీ, ప్రథమ పంచవర్షప్రణాళిక ప్రారంభమైన కొంతకాలానికి ఆంధ్రరాష్ట్రం ఏర్పడటంవల్ల, రేడియో స్టేషన్ నిర్మాణానికి స్థానంలభించలేదనీ, తమతోటి మంత్రియైన సమాచార శాఖామంత్రి ఇక్కడ రేడియో స్టేషన్ అవసరమని భావిస్తే, తాను అడ్డుతగలనని సూచించారు

కర్నూలులో విమానాశ్రయ స్థాపన విషయం ప్రస్తావిస్తూ రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఈ విషయం నివేదించి ఉంటుందని తాను భావిస్తున్నానని, అలా జరిగి ఉండని పక్షంలో, అది కార్యరూపంలోకి వస్తుందని తాను అనుకోనని సూచించారు

దేశాభ్యున్నతిని గురించి మాటలాడుతూ మంత్రుల బాధ్యత వ్యక్తిగతమైనదికాదనీ, మంచి చెడుసలను సమంగా పంచుకోవ

ప్రథమ పంచవర్ష ప్రణాళికక్రింద వంశధారప్రాజెక్టు నిర్మాణం

శాయశక్తులా కృషి చేస్తానని సంజీవరెడ్డిగారి హామీ

శ్రీకాకుళం జూన్ 6: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు మొన్నసాయింత్రం పెక్కు విధాల జరిగిన వంశధార రిజర్వాయరు శుభారంభతో ప్రసంగిస్తూ "ప్రథమ పంచవర్ష ప్రణాళికలోనే వంశధార ప్రాజెక్టునుచేర్పించుటకుశాయశక్తులా ప్రయత్నిస్తాను" అనిహామీ ఇచ్చారు

ప్రాజెక్టు నిర్మాణానికి సింగిడి మదనాపురం గొట్ట ప్రదేశాలలో పరిశీలన పూర్తి అయినదని, ఆంధ్ర చీఫ్ ఇంజనీరు నివేదికకోసం ప్రభుత్వం ఎదురు చూస్తున్నదని చెప్పారు

శ్రీ శిరట సుబ్బారావుపంతులుగారు సభకు అధ్యక్షత వహించారు

వంశధారప్రాజెక్టు పంచమ పథకం క్రింద తలపెట్టిన పనుల వివరములు, విస్తృత పాలు ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి సమర్పించారు సుబాసభకు శ్రీ బొడ్డపల్లి రాజగోపాలరావు పార్లమెంటు సభ్యులు) శ్రీ కూనమంతు సభ్యులు రాజా ఆనంతకొర, (యం యల్ ఎ) శ్రీ యల్ శేషగిరిరావు (హైకోర్టు డివిజనల్ యింజనీరు) శ్రీ కె కొండయ్య పంతులు (వంశధారా డివిజనల్ డబ్ల్యు డి ఇంజనీరు) జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె కోణ గోపాలరావు, డిప్యూటీ సూపరింటెండెంటు రంగారావుగారు కెక్కలి రికార్డు డివిజనల్ ఆఫీసరు శ్రీ డబ్ల్యు వర్మంగారాజుగారు సభకు వచ్చిరి 8000 లకు పైగా ప్రజలు శుభారంభకు వచ్చారు

ఆంధ్ర ఉపముఖ్యమంత్రి సంజీవ రెడ్డిగారు, బహిరంగసభలో ఉపన్యసిస్తూ, శ్రీకాకుళంజిల్లాలోని వెనుకబడ్డ ప్రాంతాల ప్రజల ఆర్థికస్థితిని అభివృద్ధి పరచుటయే ప్రభుత్వ విధానమని అందువల్లనే ఈ జిల్లాకు అప్పుడే 4 ప్రాజెక్టులు ప్రారంభింపడ్డవైనదని ఆంధ్ర రాష్ట్రం విడిపోవుటకాగానే ఈ సంవత్సరమే అని అనుకుపర్చడం అయినదన్నారు వంశధారకు గురించి యిలా చెప్పారు "మన వంశధార ప్రాజెక్టు మూలోండ్రపాటి దీర్ఘకాలపు స్వప్నం అయిపోయింది ఇన్ని సంవత్సరాలుగా అది జరగకపోవడానికి అనేక కారణాలున్నాయి.

ఈ ప్రాజెక్టు నీళ్ళకు పరిశీలన జింగిడి, మదనాపురము, గొట్టప్రదేశాలలో పూర్తి అయినది ఆంధ్రా చీఫ్ ఇంజనీర్ రిపోర్టుకోసరము ఆంధ్ర ప్రభుత్వము ఎదురు చూచుచున్నది అని కాగానే ఎత్తుట ఏ రిజర్వాయరు కట్టవలెను, ఎత్తుట రెగ్యులేటరు కట్టవలెను నిర్ణయము కావలెను

ఆంధ్రప్రభుత్వము ఈ వంశధారా ప్రాజెక్టు తుంగభద్రా కాలువలతో పాటుగా అమరత్వపడుచున్నది పై రెండింటి పనులు రాబోయే 10 సంవత్సరములలో పూర్తి అగుచున్నవి ఈ ప్రాజెక్టు పూర్తి అయినంతవరకు ఇది ప్రథమ పంచవర్ష ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వము తీసుకొనుటకు రాయలసీమ ప్రజలు కోరుచున్నారు ఈ ప్రాజెక్టు సంబంధించి కేంద్రమంత్రులతోనే ఒరిస్సా ముఖ్యమంత్రితో సంప్రదించడం జరిగింది. ఆ ప్రభుత్వము సుముఖముగా ఉన్నట్లు తెలుస్తుంది. ఒరిస్సా ముఖ్యమంత్రికి ఈ స్కీము పూర్తిగా తెలియ పర్చడంలోనే జరిగింది గొట్టపట్టి రిజర్వాయరుకడితే 300 ఎకరాలు మాత్రమే ఒరిస్సా భూములు మునుగునని, అక్కడ పురాతన పురుషుడ్డపడితే పాడవంతమైన భూమి కాలువలకు ఒరిస్సా ప్రాంతములోనికి మరి నీళ్ళ ప్రమాదం ఉండదని, అటువంటి నీళ్ళిడిపట్టి నిర్ణయించినా మా మా మునుగునని చెప్పబడింది నీటి అన్నింటిని ఆలోచించిన గొట్టపట్టి రిజర్వాయరు, సింగిడిపట్ట రెగ్యులేటరు నిర్మించుటయే ఉచితముగా మన్నట్లు కన్పిస్తున్నది ఈ జిల్లాలో కాలక్షేపపు పథకాలలో వంశధారా ప్రాజెక్టు స్థలనిర్ణయము విషయములో భేదాభిప్రాయములున్నవి అట్టి భేదాభిప్రాయములు మానుకోవలసి మంచిది స్థలనిర్ణయము చేసేవని ఇంజనీర్లదని గ్రహించాలి అని ఉపముఖ్యమంత్రి సలహా యిచ్చారు

అంతకు ఒకటిగా పెర్సపటి ఆంధ్ర ప్రభుత్వముతో భేదములకలిపిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వముతో పోట్లాడుటకు సాధ్యమగునని అన్నారు.

ఈ మధ్య ఏపెంట్లి మధ్యపాన నిషేధమునుకలిగి గానిచిన తీర్మానము సూర్పి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు నుండి త్రాగుడుమానాలంగానాచ్చే డబ్బుతో ఇటువంటి ప్రాజెక్టుల నిర్మించుట ఎంతయోగ్యమని మాడినని అటువంటి డబ్బు పాలిపిడబ్బు అని ఉపముఖ్యమంత్రి అన్నారు దొంగసారా లాభం తగ్గుచున్నదని, తినకున్న పూర్తిగా తెలుసునని అది కొందరు పాంపు శాఖాభివృద్ధి నిరోధకులు గావించుచున్న కుతంత్రము, త్రాగుడు అలవాటు మానివేయాలి

తిరుగుబాటులో నీ ఎన్ కి ప్రభుత్వం కాంగ్రెసుతో కలపవలసినదా? ప్రశంసనీయమైన పరిపాలన సాగిస్తున్నదని ఆయన పేర్కొన్నారు

తీర్మానాలు

కి ఎన్ కి కేంద్ర కార్యవర్గ సభ్యుడు ట్రేడ్ యూనియన్ కాయపడు అయిన ఆర్ ఎస్ యూనియన్ మృతిపట్ల సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం చేశారు అధ్యక్షుడు ఆచార్య కృపలానీ దీన్ని ప్రతిపాదించారు

ఉత్తరప్రదేశ్ లో శాంతియుతంగా జరుగుతున్న కిసాన్ ఉద్యమాన్ని అణచివేయడానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అవలంబించిన నిరంకుశ ధోరణిని ఖండిస్తూ పి పి జి రాజాగారు ప్రతిపాదించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది దీనిపై అరగంట సేపు చర్చ జరిగింది

మూడుముక్కలుగా అరెస్టులు చేయించడం, అగ్రా జిల్లాలోని ఆర్దాయ గ్రామంలో కర్ఫ్యూ విధించడంవంటి క్రూరచర్యలు అవలంబించిన ఉత్తర ప్రదేశ్ నిరంకుశత్వాన్ని పి ఎస్ పి సభ్యులందరూ గట్టిగా ఎదుర్కొని ప్రభుత్వ ధోరణిని అరికట్టాలని అతీర్మానంలో కోరబడింది

కర్ఫ్యూ విధించబడిన గ్రామంలో చాలా ఇళ్ళకు మంచినీటి వసతి పాయాలూ, పాయఖానాలు కూడా లేవు ఇటువంటి గ్రామంలో కర్ఫ్యూవిధించడాన్ని వీరు నిశితంగా గర్హించారు

అగ్నేయాసియా రక్షణవ్యవస్థ - వంకపెట్టి, ఆసియా దేశాలన్నకూడా యుద్ధ ప్రాంతంలోకి, తమ పరిధిలోకి లాగడానికి ప్యూహాన్ని ఏ అటాంటిక్ కూటమి ధోరణిపట్ల నిరసన తెలుపుతూ మరొక తీర్మానం చేయబడింది.

దక్షిణఆసియాలోకి పాకడానికి ప్రయత్నిస్తున్న సోవియట్ కూటమిని కూడా ఈ తీర్మానం గర్హించింది

ఈ రెండు ప్రపంచ కక్షలనుండీ తప్పించుకుని, స్వాతంత్ర్యం కాపాడుకుదలచిన ఆసియా దేశాలన్నీ కలిసిపనిచేయాలని ఈ తీర్మానం పిలుపునిచ్చింది

నేటి జనరల్ కార్యులు సమావేశానికి వివిధ రాష్ట్రాలనుంచి 50 మందికి పైగా ప్రతినిధులు హాజరయారు

అశోక మెహతా, డా॥ లోహియా సి ఆర్ ఆర్ పి, పి పి పోలిస్టు పార్టీ కార్యదర్శి డా॥ యూసఫ్ ఖాన్ గారు పాల్గొన్నారు

పౌరహక్కుల సంరక్షణ

ప్రజాసోషలిస్టుల సభలో విమర్శలు

ఇందూరు జూన్ 6: కాంగ్రెసు ప్రభుత్వం పౌరహక్కులను అణగద్రొక్కుతున్నదనీ, విరుద్ధోగ సమస్య పరిష్కారానికి తగిన విధంగా ప్రయత్నించడం లేదనీ ఆచార్య కృపలానీ ఇవాళ ఇక్కడ ప్రారంభమైన ప్రజా సోషలిష్టు పార్టీ జనరల్ కౌన్సిలు సమావేశంలో ఆరోపించారు ఈ సమావేశం మూడు రోజులు జరుగుతుంది

దేశంలో ఓ పక్క జనాభా పెరిగిపోతూ ఉంటే, నిరుద్యోగ సమస్య పెక్కుచ అవుతూ వుంటే మరో పక్క పరిశ్రమలను అధునికీకరణ చేయడానికి పూనుకోవడం వల్ల లక్షలకొద్దీ కార్మికులు బయటపడ్డవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు

"మన దేశానికి కావలసినది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ పంచవర్ష ప్రణాళిక ప్రణాళికలు మాత్రం దేశాన్ని పూర్తిగా పారిశ్రామికం చేయడానికై ప్రయత్నించారు పంచవర్ష ప్రణాళిక ఫలప్రదంకాకపోవడానికి యిదే మూల కారణం

ఈ ఓటమి అంగీకరించడం వల్లనే, తిరిగి ద్వితీయ ప్రణాళిక నిర్మాణం చేయబోతున్నారు అని ఆచార్య కృపలానీ ఉద్ఘాటించారు

ఇండియా పై దేశిక విధానాన్ని ఆయన మర్మిస్తూ సమిష్టిమాత్రం తప్పనియమాలని మార్చుకోవాలనీ, ఏదో కొన్ని దేశాలకు మాత్రం వీటో అధికారాలు ఇవ్వడం నిలిపివేయాలనీ అన్నారు!

ఆర్థికంగానూ, పరిపాలనా పాలధ్యం దృష్ట్యాయనూ, ఖాజాప్రయోక్తగా రాష్ట్రాలను పునర్నిర్మాణం చేయడానికి అటం కాలు ఉండకపోతే తమ పార్టీ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణకు అనుకూలమేనని పేర్కొంటూ, ఇందు నిమిత్తం కొలిచిన కమిషన్ నివేదికను త్వరలోనే ప్రకటించి, దానిని అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు

సమ్మిళిత సిద్ధాంతానికి పి ఎస్ పి అనుకూలమేనని, అది అమలులో లేనిచోట్ల పెంటనే అమలు జరపాలనీ ఆచార్య కృపలానీ అన్నారు

కె. రఘురామయ్య

న్యూఢిల్లీ, జూన్ 6: పార్లమెంటు సభ్యుడు శ్రీ కె రఘురామయ్యగారు ఇవాళ కాశ్మీరునుంచి ఇక్కడికి వచ్చారు తమిళనాడు గ్రాండ్ ట్రంక్ ఎక్స్ ప్రెస్‌లో మద్రాసు బయల్దేరి వెళ్లారు

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ జూన్ 6: ఇక్కడి కృష్ణలో నీరు ఆపకట్టుకు 8 8 అడుగులు పైన ఉన్నది

పండ్లతోటల అభివృద్ధికి తగిన చర్యలు

కోడూరులో ఆంధ్ర పెంపకందార్ల సభలో పంజాబ్ రావ్ దేశముఖ్ ఉద్బోధ

కర్నూలు, జూన్ 6: ఉత్పత్తి దృష్ట్యా పండ్ల పెంపక అభివృద్ధికి చర్యలు తీసుకోవలసి ఉన్నదని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టరు పంజాబ్ రావ్ దేశ్‌ముఖ్ ఇవాళ కోడూరులో ఆంధ్రతోటల పెంపకందార్ల మహాసభను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు

పండ్లతోటలను పెంచే విస్తీర్ణాన్ని పెంచటంద్వారా కొంతమేరకూ మరికొంతభాగం ఉత్పత్తి పెరగటానికి అభివృద్ధికర విధానాలను అనుసరించటం ద్వారానూ పండ్ల ఉత్పత్తి పెంచటానికి పూనుకోవచ్చునన్నారు!

ఇండియా మొత్తంమీద 31 కి లక్షల ఎకరాలలో పండ్లు ఉత్పత్తి జరుగుతోందనీ, ప్రధానంగా మామిడి అరటి జామరేంజు, గోవాపండ్లజాతులు ఉత్పత్తి అవుతున్నాయనీ, ఇందులో మామిడి పండ్లతోటలు 22 లక్షల ఎకరాలలో కలవనీ, ఇండియాలోగల జనాభాతో పోలిస్తే, పండ్లతోటలు గల ప్రాంతం చాలా తక్కువనీ, పేర్కొన్నారు ఒక ఎకరం పండ్లతోటకు 104 మంది చొప్పున జనం మనదేశంలో లెక్కకుమస్తే, కాలిఫోర్నియాలో ప్రతి ముగ్గురికూ ఒక ఎకరం తోట లెక్కకు ఉన్నదనీ, పాలస్తీనా, కాలిఫోర్నియాలనుంచి విత్తనాలకు చాలా ఎగుమతి చేస్తారనీ అన్నారు

తోటల పెంపకాన్ని అభివృద్ధి చేయటం ద్వారా, ఆర్థికంగా ఎక్కువ ప్రయోజనం ఉంటుందనీ, దురదృష్టవశాత్తు తగినమేరకూ అలోచించటం లేదనీ అన్నారు

ఆంధ్రతోటల పెంపకందార్ల మహాసభ విశేషాలను గురించి మా కడప విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

కోడూరు సమీపాన్నగల అనంతరాజు పేటలోని పండ్ల పరిశోధనా కేంద్రం ఆవరణలో మామిడిచెట్ల నీడను ఆంధ్ర తోటల పెంపకందారులు నిన్న చెన్నపట్ట గోపాలరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమయారు

గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ పాశ్చాత్యదేశాలలో పండ్లు ఆహారంలో ఒక ప్రధానభాగంగా వాడతారనీ మన దేశంలో అలా కావడనీ, ఆరోగ్య దృష్ట్యా పండ్లను ఆహారంగా వాడటం అవసరమనీ పేర్కొన్నారు

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ ఏ సి సుబ్బారెడ్డిగారు ప్రతి జిల్లాలో పరిశోధనా కేంద్రం ఉండాలనీ, అప్పుడు కొనే ఇతోధిక ఉత్పత్తి సాధ్యం కావన్నారు

తోటల పెంపక కళాశాల ఒకటి స్థాపించాలని శ్రీ వి కాశిరెడ్డిగారు సూచించారు

రైతేతర అధికారులు మరిపోయే పండ్ల విషయంలో అనవసర పోటీకి అవకాశం ఇవ్వకుండా మార్కెటింగుపోర్టు సంఘాల ద్వారా అమ్ముల్లో ఉండాలని శ్రీ పి వి పటాభి రామిరెడ్డి (అనంతరాజు పేట) గారు సలహా ఇచ్చారు

ఉల్లిపాయల ఎగుమతికి ఎక్కువ పడుపోయాయి కలుగకపోయాయని ఎన్ వెంకట్రారెడ్డి (జమ్మల మడుగు) గారు సూచించారు

రైతులు సంఘాలుగా ఏర్పడి, తమ సాధక బాధకాలను తెలుసుకోవాలని పూనుకోవాలనీ, సంఘాల ద్వారా తమ అవసరాలను తీర్చుకోగలరని కాకని సంజీవ్ రావ్ దేశ్‌ముఖ్ సలహా ఇచ్చారు

రాష్ట్ర వ్యవసాయ మంత్రి పి తిమ్మారెడ్డిగారు రైతులకు ఉత్పత్తికర్గ విలువ రావటం లేదంటూ, అందుకు కొన్ని మార్గాలను వివరించారు

శ్రీ వై ఆదినారాయణరెడ్డి, తదితరులు మాట్లాడారు

మార్కెటింగ్ బోర్డును తెరవాలనీ ఉల్లిపాయల పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించాలనీ, తోటల పెంపక కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలనీ ప్రభుత్వాన్ని అధ్యక్షుడూ తీర్మానాలు చేశారు రు 5000 లకు ప్రచారానికి గ్రాంటుగా ఇమ్మని ప్రభుత్వాన్ని కోరారు

శ్రీ ఆర్ గోవిందరావుగారు కృతజ్ఞతాభివందనాలను తెలిపారు కార్యదర్శి వ్యవసాయాధికారి బృందం 'మాలి' అనే నాటకాన్ని ప్రదర్శించారు

ఫలప్రదర్శనకు శ్రీ దేశముఖ్ ఆవిష్కరణోత్సవం

కేంద్రప్రభుత్వ వ్యవసాయమంత్రి శ్రీ పంజాబ్‌రావ్ దేశముఖ్ నిన్న అనంతరాజుపేట ఫలపరిశోధన కేంద్రములో ప్రథమ ఆంధ్రరాష్ట్ర ఫలప్రదర్శనానికి ఆవిష్కరణోత్సవం చేశారు

తాను రైతుకుటుంబానికి చెందిన వాడినే గనుక రైతులకష్టాలు తనకు తెలుసునని శ్రీ దేశ్‌ముఖ్ చెప్పారు చిన్నతనపు సంగతులు జ్ఞాపకంచేసి, కడపటి కొచ్చిన కష్టాన్ని ఎక్కువ లేని ఒక పేదరైతుకుటుంబానికి తనకు 20 ఎకరాల పొలం ఉండేదని తనతండ్రి ఆ పొలం పాడుచేసి గానిపై పన్నే ఆ కాయంలో ఎక్కువభాగం తనవద్దకు వినియోగించాడని దేశముఖ్ చెప్పారు

దక్షిణాదిన రైతాంగం యొక్క కష్టాలు నాకు తెలుసు పుట్టుకలంగా కష్టాలు తెలుసనీ అన్నారు

ఆంధ్రప్రదేశ్ రైతాంగం యొక్క కష్టాలు నాకు తెలుసు పుట్టుకలంగా కష్టాలు తెలుసనీ అన్నారు

దక్షిణాదిన రైతాంగం యొక్క కష్టాలు నాకు తెలుసు పుట్టుకలంగా కష్టాలు తెలుసనీ అన్నారు

ఆంధ్రప్రదేశ్

కావలెను

పిఠశేషలింగాస్తి కోన్నత పాఠశాల, రాజమహేంద్రవరం

పైన్సు, మేథమెటిక్స్, ఇంగ్లీషు, బి ఇడి లు, సెకండరీగ్రేడు అసిస్టెంటు, ఇద్దరు టెయిస్ట్ PET లు ఇద్దరు TTC బుక్ బైండింగ్ ఇన్స్ట్రక్టర్లు, పట్టుపనిబోధకురాలు (Qualified), సంగీత ఉపాధ్యాయుడు (TTC Trained)—గవర్నమెంటు స్కేలు+డి ఏ

ది 15-6-1954 లో పుట్ట ధరఖాస్తులు దిగువవార్కి చేరవలెను—

యాసంరెడ్డి వెంకట్రావు,
గౌరవ కార్యదర్శి

కమిషనరు, హిందూ రిలిజియస్ & చారిటబుల్ ఎండోమెంట్సు (పరిపాలన) శాఖ, ఆంధ్ర స్టేట్, మద్రాసు-14

హిందూ రిలిజియస్ & చారిటబుల్ ఎండోమెంట్సు (పరిపాలన) శాఖ ఆంధ్ర, మద్రాసువారి ప్రాసీడింగ్సు

హాజరు శ్రీ ఆర్ వెంకటరెడ్డి బి ఏ బి ఎల్ కమిషనరు

విషయము: నెం 9/1954 దరఖాస్తు-నెల్లూరు జిల్లా, నెల్లూరు తాలూకా, నెల్లూరు టవున్-మూలపేట-శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం విషయమై

దరఖాస్తుదారు: దేవస్థానం బోర్డు ఆఫ్ ట్రస్టీస్ అధ్యక్షుడు- నెల్లూరు జిల్లా, నెల్లూరు తాలూకా, నెల్లూరు గ్రామ-బిట్ I - S No 1576/745 మేరకు - యి 0-12 ట్లు దేవస్థానం భూమి విక్రయించుటకు మంజూరు ఉత్తర్వులు కోరుచూ 1951 సం॥ హెచ్ ఆర్ & సి ఇ ఆక్టు-29 (1) సెక్షన్ మేరకు దరఖాస్తు

ఆర్డరు నెం 83/27-5-1954

పై నెంబరు యీ దినము పై దేవస్థానం బోర్డు ఆఫ్ ట్రస్టీల చేర్మన్ హాజరైవుండగా ఆ ఖరు విచారణకు వచ్చినందున, తమముందు హాజరు పర్చిన వివరములన్నియు గమనించి, కమిషనరుగారు యీ విధముగా ఉత్తర్వును జారీచేసిరి

ఆర్డరు

ఈ సర్వే నెంబరులో యిదివరకే 0-33 సెంట్ల భూమి బహిరంగ వేలములో విక్రయింపబడి, వేలము అమ్మకములో రాబడిన ధనము సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకులో డిపాజిటు చేయబడినది మద్రాసు హెచ్ ఆర్ & సి ఇ ఆక్టు ఆఫ్ 1951 లోని 29 సెక్షన్లలో కోరిన మేరకు ఆక్షేపణ ఆర్డరు జారీచేసినట్లు ప్రకటింపబడినది గాని యెట్టి ఆక్షేపణలు రాలేదు ఈ స్వల్ప విస్తీర్ణము గల భూమికి మార్కెటు రు 4,000/- రాబట్టవచ్చును తద్వారా వచ్చు వల్ల ఉద్యోగులు కొనుటకు వినియోగింపవలసి ఐదినది ఒక యకరం పల్లం భూమికి మార్కెటు రు 860/-లు ఆదాయం రాగలిగియుండగా, పై భూమికి పాలు మరి ఆదాయం రు 18/- మైనా లేదు అందు చేత పై భూమి విలేంచేయడం, వేలంధనము సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకులో డిపాజిట్ చేయడం దేవస్థానానికి ఆదాయంగా భావింపబడినది పై నెంబరుల దృష్ట్యా కమిషనరుగారి నుండారు ఉత్తర్వులకు లోబడి పై భూమిని బహిరంగ వేలములో విక్రయింప ఉత్తర్వు లివ్వడమయినది.

కమిషనరు

మెండరు నోటీసు

1954-55 సంవత్సరపు కర్నూలు జిల్లా బోర్డు ఆఫీసుకు కావలసిన స్టేషనరీ వస్తువులను సరఫరా చేయుటకుగాను వేలు కలిగిన మెండర్లు 25-6-54 తేది సాయంత్రము 5 గంటలవరకు ఈ క్రింది అడ్రసు కలవారిచే తీసికొనబడును సరఫరా కావలసిన వస్తువుల జాబితా మరియు మెండరు షరతులు జిల్లాబోర్డు ఆఫీసుకు వ్రాతమూలకముగా వ్రాసి తెప్పించుకొనవచ్చును

కర్నూలు జిల్లా బోర్డు ఆఫీసు బదలానిపల్లె | సం జి రంగారెడ్డి స్పెషల్ ఆఫీసరుగారి పర్సనల్ అసిస్టెంట్

గుడివాడ కాలేజి, గుడివాడ

వేసవి శలవుల తర్వాత పై కాలేజి 1954 జూన్ 16 బుధవారం తెరవబడుతున్నది దినపత్రికలలో కోర్సులలో విద్య బోధింపబడును

1 ఇంటర్మీడియెట్

పార్టు I - ఇంగ్లీషు
పార్టు II - తెలుగు, హిందీ, సంస్కృతము.
పార్టు III -
(ఎ) కెమిస్ట్రీ, ఫిజిక్సు, కెమిస్ట్రీ
(బి) జియాలజీ, ఫిజిక్సు, కెమిస్ట్రీ
(సి) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, ఎకనమిక్సు, & బ్యాంకింగ
(డి) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, అడ్వాన్సుడ్ ఇంగ్లీషు
(ఇ) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, అడ్వాన్సుడ్ తెలుగు
(యఫ్) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, అడ్వాన్సుడ్ హిందీ
(జి) ఇండియన్ హిస్టరీ, సివిక్సు, ఇండియన్ అడ్మినిస్ట్రేషన్, అడ్వాన్సుడ్ ఇంగ్లీషు
(హెచ్) ఎకనమిక్ జాగ్రఫీ & ఎకనమిక్ హిస్టరీ, ఎకనమిక్సు, & బ్యాంకింగ, అకౌంటెన్సీ మరియు జనరల్ కమర్షియల్ నాలెడ్జి ఎకనమిక్సు మరియు బ్యాంకింగ

2 బి ఏ డిగ్రీ

పార్టు I - ఇంగ్లీషు
పార్టు II - తెలుగు & హిందీ
పార్టు III -
(ఎ) కెమిస్ట్రీ (స్పెషల్ సబ్జెక్టు - ఆప్షనల్)
(బి) హిస్టరీ మెయిన్
(సి) ఎకనమిక్సు మెయిన్.
(డి) తెలుగు.
(ఇ) ఇంగ్లీషు

3 బి కామ్ డిగ్రీ

ఆప్షనల్ సబ్జెక్టులు: అడ్వాన్సుడ్ అకౌంటింగ్ & ఆడిటింగ్

4 బి ఎస్‌సి డిగ్రీ

జాలాజీ మెయిన్ (బాటనీ మరియు కెమిస్ట్రీ సబ్ సిడియరీస్)

పోస్టేజి క్రింద ఒక అడ్రస్టాంపు పంపిన ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారములు పంపబడును కాలేజి ఆఫీసులో నిజంగా దరఖాస్తులు కావలసిన వారికి నేరుగా యివ్వబడును పరీక్షా ఫలితాలు ప్రకటింపబడిన ఒక రెండు వారాల్లోగా ప్రిన్సిపాలుగారికి దరఖాస్తులు చేరేటట్లుగా పంపాలి

రాజ వెంకటరామయ్య
కరస్పాండెంటు

పుళికపురం, స్కౌటు ఉపాధ్యాయుల శిక్షణ శిబిరములో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ఫోటో. పైవరసలో మధ్య నిలుచున్నవారు శ్రీ రేణుకాప్రసాద్



ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతన కాకినాడలో గూడెం తాలూకా పంచదవల్లి శ్రీ విజ్ఞానసమితి ప్రథమ వార్షికోత్సవం ఇటీవల జరిగినప్పటి దృశ్యం.



జూలై-ఆగస్టు నెలల్లో మద్రాసులో జరిగే నేషనల్ ఫుట్‌బాల్ పోటీలలో పాల్గొనబోతున్న ఆంధ్ర ఫుట్‌బాల్ జట్టు; ఆంధ్ర ఫుట్‌బాల్ సంఘ సభ్యులతో.

నీరాల నదీపరంలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురైన ఇంగోళ్లు గ్రామదృశ్యం.

తూర్పుపాకిస్తాన్ యునైటెడ్‌ఫ్రంట్ పార్టీ సమావేశాన్ని నిషేధిస్తూ ఆర్డినెన్సు

నాయకుడు ఫజ్లుల్ హక్‌ను శాసనసభ్యులు కలుసుకోడానికి ఆటంకం

ఢాకా మేజిస్ట్రేటు ఉత్తర్వు

ఢాకా, జూన్ 6 తూర్పు బెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంటు పార్టీ నాయకులు ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకి ఏర్పాటు చేసుకున్న సమావేశం హఠాత్తుగా నిషేధింపబడింది ప్రజారక్షణ చట్టరీత్యా నిషేధపు ఉత్తరువులు జారీ చేయబడినవి

పోలీసులు ఈ పార్టీ కార్యాలయానికి తాళాలు వేసి గుమ్మంలో కాపలా నిలిచారు

నిన్న ఫ్రంటు నాయక సభ్యులు కొందరు తమనాయకుడు ఫజ్లుల్ హక్‌ను కలుసుకోడానికి వెళ్లారు అక్కడకూడా సాయుధ పోలీసులు కాపలాఉండి వీళ్లని లోపలికి వెళ్లనుండా అడ్డుకున్నారు

అయితే పరిమితులను, కొందరుశాసన సభ్యులనీ, పార్టీసభ్యులనీ ఒక్కొక్కసారి ముగ్గురినిమాత్రమే లోపలికి వదిలారు ఇదివరకే పార్టీ సభ్యులు ఇద్దరు ఆ సమావేశానికి హాజరయినారు

ఆ సమావేశంలో పాల్గొనవలసిన మరి ఇద్దరు సభ్యులు ఇంకా రాలేదు

పోలీసు కమిషనర్ ఆ సమావేశం జరగకూడదని ఆదేశించినట్లు తెలియవచ్చింది

ఈ సమావేశం ఆపివేయడానికి ఆదేశాలు ఇవ్వడానికి ముందు ఆ సమావేశానికి హాజరయిన సభ్యులు కొందరు ఆ సమావేశం జరగకుండా ఆపివేయడం అన్యాయమని ఆక్షేప

హైద్రాబాదు, విజయవాడ & మద్రాసు స్వాగతం

కవిరాజ్ పండిత దురాపతిర్యవైద్య వాచస్పతి, ప్రపంచ ప్రఖ్యాతి వహించిన కల్పా ఇండియా లో ముఖ్యపట్నాలగు ప్రతినెలవెళ్లెదరు

సంప్రదింపు ప్రదేశాలు, గంటలు

హోటల్ సుహైల్ హోటల్ 88 అప్పుపర్దు వీధి ఏ॥ందరాబాదు ఫోన్: 7474 ప్రతినెల 10 మధ్యాహ్నం 11 తేదీలు

వెడ్కం హోటల్ సుమతి బిల్డింగ్ గాంధీ పర్సర్ విజయవాడ కి ఫోన్: 288 ప్రతినెల 12, 13 తేదీలు

అంబాసిడర్ హోటల్, 151, మౌంట్ రోడ్డు, మద్రాసు-2 ఫోన్ 88923 ప్రతినెల 14 15 తేదీలు

ఉ॥ 7-30 నుండి మ॥ 12 30 వరకు సా॥ 4-0 నుండి రా॥ 7 30 వరకు, వారిని వ్యయముగా కలుసుకొని వైద్య సలహాపొందుడు

కార్యక్రమం తు॥ వ॥ తప్పకుండుటకై విమానములో ప్రయాణము చేయుదుడు

"నవరత్న కల్ప" వాడండి

వజ్రము, రత్నములు, ముత్యములు, పగడ పుష్యరాగ వజ్రాలు గోమేధికము నీలము, నీలమణి, వగైరా తొమ్మిది విలువగల రాళ్లు గలవనిది

గుండె జబ్బులకు	పిచ్చికి
పరమాయు ఐశ్వర్యతకు	అతిమూత్రమునకు
అజీర్ణ వ్యాధులకు	మూర్ఛకు
రక్తవిషములకు	మొలలు, ఉబ్బసం

శాశ్వతముగా పోవుటకు వాడండి ఆరోగ్యమును వేయిరెట్లుగానికి దీని కిదియే పాటి

పిల్లి, పెంగుబాలు, కోయిలంతైనా పేలం, కాలిక్కు కొట్టాయం క్వినా, & ఎన్నాపేరం ఇంపుల అడ్రసులకు, ఇతర వివరములకు వ్రాయండి.

The Manager NAVRATNA KALPA PHARMACY Jullundur City (India) Gram: Navratna Phone 401

కావలెను

పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు లోకల్ లైబ్రరి అథారిటీ కార్యాలయం క్రింద యున్న బ్రాంచి లైబ్రరీలలో బ్రాంచి లైబ్రేరియనుల ఉద్యోగాలకు 10-6-54 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి ఈ ఉద్యోగాలకు కావలసిన అర్హతలు

(1) పబ్లిక్ సర్వీసుకుగాని, యూనివర్సిటీ కోర్సుకుగాని, ఎలిజిబిలిటీతో ఎస్ ఎస్ యల్ సి పాసుకావాలి మరియు.

(2) ఒక యూనివర్సిటీ లైబ్రేరియన్స్ కోర్సులో సర్టిఫికేటుకోర్సు జయప్రదంగా పూర్తిచేసి వుండాలి

వయస్సు 1-6-54 తేదీన 25 సంవత్సరాలకు వయస్సుకలిగివుండవలెను

జీతం రు 45-2-85 లు జీతం

క్లర్కులు రు 65-5-125 లకు మార్పుడానికి ఆలోచింప బడుచున్నది లైబ్రేరియన్ కోర్సులో సర్టిఫికేటు కోర్సు చదువని వారు గూడ దరఖాస్తు చేయవచ్చును పెలక్టు అయినతరువాత వారు 8 నెలలపాటు లైబ్రేరియన్ కోర్సులో సర్టిఫికేటు కోర్సు చదివేనిమిత్తము వారిని పంపబడెదరు చదువుకోర్సు కాలములో అలవెన్సులు, స్టయిపండులు యివ్వబడును అట్టి అభ్యర్థులు లోకల్ లైబ్రరీ అథారిటీలో కనీసము రెండు॥లు పని చేస్తామని హామీయిస్తూ రెండుసూరిటీలతో కూడు కాంట్రాక్టు వ్రాసి యివ్వవలెను దరఖాస్తులు సర్కులులో పంపి దరఖాస్తు వారులందరు 11-6-54 తేదీన ఉదయం 8 గం॥ లకు పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు డిస్ట్రిక్టు సెంట్రల్ లైబ్రరీ భవనమునందు ఇంటర్వ్యూ చేయబడుటకు హాజరు కావలెను తదితర వివరములకు డిస్ట్రిక్టు లోకల్ లైబ్రరీ అథారిటీ పశ్చిమగోదావరి ఏలూరుమండి తెలుసుకొన కత్తును 15-5-54 న జరిగిన సెలక్షను రద్దుచేయడ మైనది

(సం) మహమ్మద్ సుబాబాజీ అలీ, సెక్రటరీ- L. L. A పశ్చిమ గోదావరి ఏలూరు, 2-6-54

హోమదాస్ కో ఆపరేటివ్ ఇన్‌స్టిట్యూట్, రాజమండ్రి

1954 55 వ సం॥ కో ఆపరేటివ్ సూపర్ విజన్ కోర్సు ట్రయినింగు 1-7-1954 వ తేదీన ప్రారంభించబడును కాలేజి కోర్సునకు శేష పట్టికకు పరీక్షకుగల అర్హత గల ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసయిన వారు చేర్చుకొనబడుదురు సహకార సంఘాలు, పరిశ్రమల మరియు పనుకతరగతి జాతులవారు ఎస్ ఎస్ ఎల్ సి కి హాజరు అయి తప్పినను ఈ దిగువ కనీసపు మార్కులు సంపాదించిన యెడల ప్రవేశమునకు అర్హత కల్గియుండురు ఇంగ్లీషు 20% లెఖ్కలు 20% తెలుగు 25%, మొత్తం 9 నెలల కోర్సుకు ఫీజు రు 50/ దరఖాస్తులు, దరఖాస్తుదారుని పేరు, వయస్సు, కులము, విద్యాయోగ్యతలు అడ్రసు మొదలగు వివరములతో నెల్లూరు, తెనాలి, విజయవాడ, మచిలీపట్నం, ఏలూరు రాజమండ్రి, రామచంద్రపురం, అమలాపురం, కాకినాడ, విజయనగరం, త్రికోటపురం కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల జ్వారాగాని లేక ఇన్‌స్టిట్యూటునకు గాని 20-6 1954 తేదీలోగా పంపబడవలయును వివరములు సెంట్రలు బ్యాంకులను గాని ఇన్‌స్టిట్యూటును గాని అడిగి తెలుసుకొనవచ్చును.

రాజమండ్రి తి 6-6-1954 } ఓ బాపినీడు సూపరింటెండెంటు

రాష్ట్రవార్తలు

యలమంచిలి

యలమంచిలి కాటూరి హైస్కూలు యిన్సెపెక్టరుగా పని చేస్తూ యున్న శ్రీ అయల సోమయాజుల కామేశ్వర రావుగారు పోలవరం రేంజికి బదలీ కాబడిన పందర్భమున ఆయన గౌరవార్థము వారికిని, వారిస్థానే అత్యోట నుండి యిన్నటకు బదిలీ కాబడిన శ్రీ గంటి వరసింహమూర్తి గారికిని పంచాయితీబోర్డువారు అల్పాహారవిందొసగిరి

శ్రీరామనవమి భక్తసమాజమువారు శ్రీ సుంకర అప్పలస్వామిగారి యాజమాన్యమున 3 వేలమంది బీదలకు అన్నదానము గావించారు

గుంటూరు

మే 29 తేదీ శనివారం సాయంత్రం ఆంధ్ర సంపత్సాధారణ సమావేశము శ్రీ పాలా రామమూర్తి గారింట్లో శ్రీ చూర్యనారాయణాచార్యులు గారి వేదప్రవచనముతో ప్రారంభమైంది ప్రజ్ఞాశ్రీ ఉప్పల వేంకటశాస్త్రి కవివర్యులు తమ స్వీయరచనలు 'సృష్టిభక్తి' (ప్రజ్ఞాసుధాదము) 'కరుడు' అనువాదిని చదివి వినిపించారు శ్రీ సోరి నరసింహశాస్త్రి గారు పోతన భాగవత ప్రాణ్యమును గురించి ఉపన్యసించారు చిరంజీవి కుమారి ఆకుల అన్నపూర్ణ వీణావాద్యము జరిగిన తర్వాత కార్యదర్శి రామమూర్తిగారి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది

కాకినాడ

స్థానిక ప్యాపులర్ మ్యుటోరియల్ స్కూలు ఉపాధ్యాయులను విద్యార్థులను నేడు ఆంధ్ర రత్న గోపాల కృష్ణయ్య గారి జయంతిని పైభవముగా జరిపారు స్కూలు ప్రిన్సిపాలు శ్రీ మహీధర కామేశ్వరరావు, విద్యాశాఖ గోపినిని గురించియు, బ్రహ్మాణ మతిమును గురించియు ఉపన్యసించారు శ్రీ యుతులు తోలేటి జానకి మూర్తి, లయోనెల్ బోల్టు గారలు రామదండును గురించి గోపాల కృష్ణయ్య గారి జీవితి చరిత్రను గూర్చి ముచ్చటించారు మహీధర శ్రీరామమూర్తిగారి వందన సమర్పణతో సభ ముగిసెను

గుంతకల్లు

పట్టణ హరిజన బాలికల వసతి గృహము కమిటి సమావేశము శ్రీ సి అరుణాచలంగారి యింటియందు శ్రీ సి అరుణాచలంగారి అధ్యక్షతన జరిగినది సమావేశమునకు శ్రీ శ పురుషోత్తమరావుగారు, శ్రీ శ అర్. విశ్వనాథగారు, శ్రీ, శ తిప్పయ్య, శ్రీ జి తిమ్మరుసు గార్లు ప్రత్యేకాహ్వానము పైన శ్రీయం కాశీరామ్, శ్రీ జిల్లుల రామకృష్ణారావు హాజరైనారు

హాస్టలు అభివృద్ధికిగాను ప్రజల నుండి విరాళములు వసూలు చేయుటకు ఏకగ్రీవంగా నిర్ణయింప బడినది

హాస్టలువారు ప్రస్తుతమున్న బాలికలకొక అవదనుగా నలుగురిని చేర్చుకొనుటకు తీర్మానించారు

రొంపిచర్ల

ఈ గ్రామములో మే 30 తేదినుండి 12 దినములు పశువుల పరమ పంచాయతీబోర్డువారి ఆధ్వర్యమున నిర్వహింపబడినది తే 1-6-54 ది సాయంత్రము పశువుల పరమలో పంచాయతీ బోర్డు వుపాధ్యక్షులు శ్రీ జి క్రిష్టయ్య గారి ఆధ్వర్యమున సుహిరంగసభ జరిగినది పశువుల డాక్టరు శ్రీ వాగరాజు రావుగారు పశు సంపద అభివృద్ధిని గురించి రైతులకు సముచిత సలహా లిచ్చారు మంచి పశువులకు మూడు బహుమతులు స్థానిక పంచాయతీ బోర్డు వారు పశువుల డాక్టరు గారిచే యిప్పించారు ఉపాధ్యక్షులు శ్రీజి కృష్ణయ్య గారి ప్రసంగముతో సభ సమాప్తమైనది

పెద్దాపురం

స్థానిక శ్రీ వీరరాజా హైస్కూలులో యస్ యస్ యల్ సి క్లాసు 1953-54 లో స్థాపించబడినది మొదటి బట్టు ఎస్ ఎస్ ఎల్ సి పరీక్షకు హాజరైన 39 విద్యార్థులలో 24 గురు ఉత్తీర్ణులైనారు పురప్రముఖులు విద్యాప్రేమికులు ఒక సంఘముగా చేరి పాఠశాల అభివృద్ధికొరకు తమ ఏర్పాట్లు చేస్తున్నారు యీ సంవత్సరమే సుమారు లక్ష రూపాయిలు విలువచేసే భవనములు, రసాయనిక పరికరములు వగైరాలు ఏర్పాటు చేశారు (స్వ వి)

కాళహస్తి

పన్నిధిపథిలోని శ్రీ రామ పరమాలయ ప్రథమ వార్షికోత్సవం, పంచాయతీబోర్డు అధ్యక్షులు జయరాంరావు పవర్ అధ్యక్షతన జరుపబడింది సభకు పలువురు విచ్చేశారు స్కూల్లో డ్రిల్లు టీచర్ స్పెక్టరు, శ్రీ యం రామమూర్తి గారు, బోర్డుహైస్కూలు ప్రధానోపాధ్యాయులు పి రాజగోపాలయ్యగారు పరమాలయ ఆరోగ్యకత గురించి మాట్లాడారు. పత్రికారచయిత శ్రీ శ ఈశ్వరయ్య శెట్టిగారు, పరమాలయము పరమ ఒక॥రంపాటు ఒక దినపత్రిక ఇవ్వవలెనని కోరుతూ యిచ్చిన వినతిపత్రము సభలో చదివి వినిపించారు శ్రీ ఎం రామస్వామిగారు గూడా మాట్లాడిన ఎదట లోహిదాసు గారి వందనాలతో సభముగిసింది.

కుంచనపల్లి

కుంచనపల్లి గ్రామంలో స్థాపించబడిన శ్రీ విజ్ఞానసమితికి ప్రథమ వార్షికోత్సవం మే 31, జూన్ 1 తేదీలందు జరుపబడింది 31 మే తేదీని ఉదయం నగర సంకీర్తనము-ప్రార్థన, పతాకోత్సవం, రాత్రి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి గారి అధ్యక్షతన సభ జరిగింది శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారి ప్రార్థనానంతరం, శ్రేయోభిలాషి ముదిగంటి జగన్నాథశాస్త్రి డాక్టరు శ్రీ బిల్వాడి శేషగిరిరావు, ప్రత్తి శేషయ్య, కూచి వెంకటసుబ్బారావు, రాజాలో భాస్కరరావు గార్లు ప్రసంగించారు కార్యదర్శి నివేదిక శ్రీ పి వి చలపతిరావుగారు చదివారు సంఘాధ్యక్షులు జి విజయరామారావు గారి వందనములతో సభ ముగిసినది

సమితి భృత్యులు "యేకాభిప్రాయం" (పల్లెటూరి రాజకీయాలు) నాటిక ప్రదర్శించిరి జూన్ 1 వ తేదీ రాత్రి 9 గంటలకు పెదపాటి కృష్ణమూర్తి భాగవతార్ గారిచే "సతీ అనసూయ" హరికథ చెప్పబడినది విజ్ఞానసమితికి అధ్యక్షులుగా గోపరాజు విజయరామారావుగారిని, ఉపాధ్యక్షులుగా కూచి వెంకటసుబ్బారావుగారిని, కోశాధికారిగా కొయం వి చలపతిరావుగారిని, కార్యదర్శిగా వి వి యస్ యస్ కృష్ణారావుగారిని కార్యవర్గ సభ్యులుగా ఏడుగురిని యెన్నుకొన్నారు

శ్రీకాళహస్తిలో త్యాగరాజ ఉత్సవాలు

శ్రీకాళహస్తి జూన్ 3: శ్రీకాళహస్తి త్యాగరాయ కమిటీ అధ్వర్యమున భక్త త్యాగరాయ యుత్సవము, మే నెల 28 తేది మొదలు 80 తేదివరకు చాల వైభవముగా శ్రీ కాళహస్తీశ్వరాలయములో జరుపబడినవి ప్రతిదినము ప్రఖ్యాతి చెందినసంగీత విద్వాంసులచే సంగీత కచ్చేరీలు, హరికథా కాలక్షేపములు జరుపబడినవి కడపటి దినమున శ్రీ సి శే జగన్నాథం తిరువట్లూరి బ్రదర్స్ వారిచే నాగస్వర కచ్చేరి జరుపబడినది ఉత్సవము పురవీధుల గుండా జరుపబడినది

కృష్ణామండల రచయితల ద్వితీయ మహాసభ

బందర్, జూన్ 6: కృష్ణామండల రచయితల ద్వితీయ మహాసభ బందరు టౌను హాలులో జూన్ 18 తేదీ సాయంకాలము 4 గంటలనుండి బందరు ఆంధ్ర జాతీయ కళాశాల ప్రిన్సిపాల్ గారైన శ్రీయస్ టి జి వరదాచార్యులు (ఎం ఏ ఆనర్సు) గారి అధ్యక్షతన క్రింద జరుగుతుంది మహాసభను బందరు హిందూ కళాశాల ఆంధ్రోపన్యాసకులైన శ్రీ విద్వాన్ ప్రయాగ కోదండ రామశాస్త్రిగారు ప్రారంభిస్తారు అని ఆహ్వాన సంఘాధ్యక్షుడు మల్లెపల్లి రంగాచార్యులుగారు వ్రాస్తున్నారు

పశ్చిమ గోదావరిజిల్లా పత్రికా రచయితల సభ

కాకినాడ, జూన్ 4 పశ్చిమ గోదావరిజిల్లా పత్రికా రచయితల మహాసభ జూలైమాసంలో జరుపుటకు గాను తాత్కాలికంగా జిల్లా సంఘానికి అధ్యక్షులుగా శ్రీ జి ఆర్ వర్మ గారిని, కోశాధికారిగా శ్రీ యద్దన పూడి సూర్యనారాయణమూర్తిగారిని, కార్యదర్శులుగా దూడగడప రామకృష్ణారావు, కోటి కృష్ణారావుగార్లను యెన్నుకొన్నారు

రైల్వే మెకానికల్ పనివారల సభ

బిట్రగుంట, జూన్ 4 దక్షిణ రైల్వే సిబ్బంది యూనియన్ బిట్రగుంట శాఖవారు యీ నెల 19 20 తేదీలలో షెడ్ అండ్ మెకానికల్ మహాసభ ఏర్పాటు చేస్తున్నారు అసోసియేషన్ వర్కింగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి వెంగయ్యరాయన్ గారు అధ్యక్షతన వహిస్తారు శ్రీ యం సి రాజ్యమి నాయుడుగారు ప్రారంభిస్తారు శ్రీ జి ఎల్. నరసింగరావుగారు జెండా ప్రతిష్ఠిస్తారు

కమ్మకొత్తూరు గ్రామంలో దోరీ

జూన్ 4 వ తేదీ కమ్మకొత్తూరు గ్రామంలో శ్రీ గుడ్లూరు రాగప్ప నాయుడు యింటిలో దోరీ జరిగి సుమారు రు 700/- విలువగల నగలు కొట్టుపోయినట్లు తెలియుచున్నది శ్రీ యం రంగరాజు ఎజ్ యిన్స్ పెక్టరు దర్యాప్తు చేయుచున్నారు

సభలు-సమావేశాలు

జూన్ నెల 1 వ తేదీని జరుగవలసిన ఆంధ్ర రాష్ట్ర కర్మకార సంఘపు పంచమ వార్షికోత్సవం జూన్ నెల చివరివారంలో జరుగునని స్థానిక, యిలోపుగా అన్ని తాలూకా జిల్లాల కార్యవర్గ జాబితాలను కార్యదర్శికి అందచేయవలెనని సదరు సంఘ ప్రధాన కార్యదర్శి మల్లెపూడి రంగేశ్వరరావు (ఎం ఎల్ ఏ) గారు తెలియజేస్తున్నారు.

ఒరిస్సాలోని ఆంధ్రజిల్లాలు

అఖిల ఒరిస్సా ఆంధ్ర మహాసభ విజ్ఞప్తి

బరంపురం, జూన్ 4: గంజాం జిల్లాలోని తెలుగుప్రాంతాలు, కోరాపుట్టిజిల్లా పూర్తిగాను ఆంధ్రరాష్ట్రంలో చేర్చబడినవి అవసరాన్ని వివరిస్తూ అఖిల ఒరిస్సా ఆంధ్ర మహాసభ ఒక నివేదికను ఇటీవల భజల్ అలీ కమీషనుకు అందజేసింది

అధ్యక్షుడు ఎమ్ వి రమణరావు ప్రధాన కార్యదర్శి కె వి రమణమూర్తిగార్లు సంతకాలు చేశారు

ఆ మెమోరాండంలో ఇంకా ఇలా వివరించబడింది

1936 లో ఒరిస్సారాష్ట్రం ఏర్పాటుచేయబడ్డప్పుడు మద్రాసు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు, ఆ ప్రాంతంలో నివసించే ప్రజల అభీష్టానికి విరుద్ధంగా ఒరిస్సాలో చేర్చటం జరిగింది పర్లాకిమిడి సుమారా జా జయపూర్ మహారాజా, గంజాంజిల్లా జమీందార్ల కోరికప్రకారం ఒరిస్సాలో చేర్చటం జరిగింది ఒరిస్సాభాషా ప్రాతిపదిక ఏర్పడాలని భావించబడినా, భాషామాత్ర ప్రకారం యీ నిర్ణయం జరగలేదు ఈ విధంగా ప్రస్తుత గంజాంజిల్లాలోని ప్రాంతాలు కోరాపుట్టిజిల్లా ఒరిస్సాలో చేర్చటంతో ఆ ప్రాంతాల ఆంధ్రులకు చాలా అన్యాయం జరిగింది

ఫజిల్ కమిటీ 1931-32 లో దర్యాప్తు చేసినప్పుడు మద్రాసు ప్రభుత్వానికి ప్రమేయంలేదనీ, మద్రాసు కౌన్సిల్ విశాఖజిల్లాలోని ఏ భాగంగాని, గంజాంలోని దక్షిణ భాగాన్ని, మెహిరీకొండలకు దక్షిణ ప్రాంతం ఒరిస్సాకు కూర్చరాదని తీర్మానించిందనీ, దానిని మద్రాసు ప్రభుత్వం బలపరచటం జరిగిందనీ పేర్కొనబడింది

ఫజిల్ కమిటీ బరంపురం పట్టణం, బరంపురం తాలూకాలో కొంతభాగం, భద్రపురం తాలూకా, పర్లాకిమిడి ఎస్టేటు, జయపూర్ ఎస్టేట్ చేర్చాలని సిఫార్సు చేసిందనీ తాకమిటీ నివేదిక 1931 జనవరి ప్రాతిపదికగా తయారు చేయబడిందనీ, ఒరియావారి సంఖ్య పెంచటానికి ఇటీవల అనేక గ్రామాలు బరంపురం పట్టణంలో చేర్చటం జరిగిందనీ, వాటిని వదిలివేస్తే, తెలుగువారే అధికంగా ఉంటారనీ పేర్కొనబడింది

పర్లాకిమిడిలో ఎక్కువగా తెలుగువారే ఉన్నారనీ, ఇప్పటికీ ఆ పరిస్థితి అలాగే ఉన్నదనీ, ఈ సందర్భంలో సామ్యూల్ హోర్ వాక్యాలను పేర్కొంటూ ఈ ప్రాంతాన్ని పూర్తిగా ఆంధ్రలో చేర్చాలనీ స్వీకరించబడింది

జయపూర్ ఎస్టేటులోని చాలా మంది ప్రజలు ఆదిమవాసులేననీ, వీరికి విశాఖజిల్లాకు అన్నివిధాలా పన్నిహితత్వం ఉన్నదనీ, కోరాపుట్టి అనిపిలవబడే ఈ ప్రాంతంకూడా పూర్తిగా ఆంధ్రరాష్ట్రంలో చేర్చబడాలనీ కోరబడింది

చారిత్రకంగా మాసీమా ఈ ప్రాంతాలకు ఒరిస్సాకు ఎట్టి సంపర్కంలేదని వివరించబడింది

వాణిజ్య సంబంధాలుకూడా ఆంధ్ర ప్రాంతంతో లంకెపడిఉన్నవనీ, వ్యాపారం తెలుగువారిచేతులలోనే ఎంతో కాలంగా ఉంటూ ఉందనీ, జనాభాలెక్కలు పూర్తిగా సమ్మదగినవిగా ఉండవనీ పేర్కొనబడింది

ఒరిస్సా ప్రభుత్వం ఆంధ్రుల పట్ల చూపుతున్న సవతితల్లి ప్రేమను వివరిస్తూ ఆంధ్రులకు కలుగుతున్న అసౌకర్యాలను వివరించటం జరిగింది

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం దృష్ట్యా, ఒరిస్సాలో ఏర్పడబడిన ఆంధ్ర ప్రాంతాలైన బరంపురం తాలూకాలోని బరంపురం పట్టణంతో కలిపి కొంతభాగం, భద్రపురం తాలూకాలోని కొంతభాగం, పర్లాకిమిడి తాలూకా, కోరాపుట్ జిల్లా ఆంధ్ర రాష్ట్రంలో చేర్చాలని అఖిల ఒరిస్సా ఆంధ్ర మహాసభ అభ్యర్థించింది

బాహారులో పోలీసు బలం హెచ్చింపు

పుదుచ్చేరి, జూన్ 6 పుదుచ్చేరికి 12 మైళ్ల దూరంలోఉన్న బాహూర్ కమ్యూన్ లో బలీకోద్యమ వాదుల పంచలనాన్ని అణచివేసే నిమిత్తం ఫ్రెంచి అధికారులు తమ పోలీసు బలాన్ని పెంచివట్లు నేను తెలియవచ్చింది మొదట 80 మందేఉన్న పోలీసుబలం ఇప్పుడు 200 కి పెంచబడింది

ఫ్రెంచి ఇండియా బలీకోద్యమ కేంద్ర సంఘ కార్యదర్శి ఎస్ పెరుమాళ్ గారు పారిస్ సంప్రదింపుల వైఫల్యాన్ని గురించి నేడిక్కడ వ్యాఖ్యానిస్తూ, ఈ స్థావరాలను పెద్ద దేశాలకు యుద్ధ స్థావరాలుగా విక్రయించాలన్న ఫ్రెంచి ఉద్దేశాలే దానికి కారణమని అన్నారు ఫ్రెంచి అధి నివేశాలు ఇండియాలో బలీకమయే వరకూ బలీకోద్యమ వాదులు విక్రమించరని ఉద్ఘాటించారు

ఫ్రెంచి ఇండియా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్ జీవరత్నంగారు నేడొక ప్రకటనచేస్తూ, ఈపందిగ్ధ సమయంలో ఫ్రెంచిఇండియా ప్రజలంతా ఏకంగా నిలవాలని విజ్ఞప్తిచేశారు ఫ్రాన్స్ గౌరవంగా ఈఅధినివేశాలను విడిచి వెళ్లదని నిరూపించ బుద్ధనీ, దాని ప్రతిఫలాన్ని ఫ్రాన్స్ అనుభవించక తప్పదనీ హెచ్చరించారు.

సిద్ధేశ్వరం, గండికోట, తుంగభద్ర హైలెవెల్ కాలువ

ప్రాధాన్యమివ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రికి కర్నూలుజిల్లా కాంగ్రెసు సంఘ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, జూన్ 6 పంచవర్ష ప్రణాళికలో సిద్ధేశ్వరం, గండికోట ప్రాజెక్టులతో తుంగభద్ర హైలెవెల్ కాలువకూ ప్రాధాన్యం ఇవ్వాలనిఅభ్యర్థిస్తూ కర్నూలుజిల్లా కాంగ్రెసు సంఘం ఒక విజ్ఞప్తిని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారికు సమర్పించింది

జిల్లా తాలూకా, పట్టణకాంగ్రెసు కార్యకర్తలు ఆర్థికమంత్రిని కలుసుకున్నారు జిలా కాంగ్రెసుఅధ్యక్షుడు పి వెంకటసుబ్బయ్య, కల్లూరు సుబ్బారావు ఎమ్ వెంకటసుబ్బయ్య, విజయభాస్కరరెడ్డి, ఘనదారిసుబ్బారెడ్డి, అబుల్ సలామ్, మహబూబ్ అలీఖాన్, వి పంతీపరెడ్డి ఎమ్ రామలింగయ్యగార్లు తదితరులు కలుసుకుని మాట్లాడారు

జిల్లాకాంగ్రెసువారు సమర్పించిన విజ్ఞప్తిలో ఈప్రాజెక్టుల నిర్మయించటంలో ఆహారోత్పత్తికి ప్రాధాన్యత దృష్టిలో కాకుండా, తెమనిరూమ్లలా దృష్టిని వ్యక్తపరచాలనీ, రాయలసీమలోని ప్రతిపంటే పల్లపేలకు ఎంతో ఉపకరిస్తుందనీ, మంచినీటి సౌకర్యాలు తక్కువైన అలూరు ఉరవకొండ, గుత్తిప్రాంతాలకు నీటిసదుపాయాలు ఏర్పడగలవనీ అన్నారు

ఆంధ్రరాజధాని అభివృద్ధి సంఘం తమ విజ్ఞప్తిలో కర్నూలుపట్టణ అభివృద్ధికి కోట్ల రూపాయలు ఆంధ్ర ప్రభుత్వానికి ఇవ్వాలని సూచించింది

వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో వేటికి ప్రాధాన్యత నివ్వటమనే విషయం రాష్ట్ర ప్రభుత్వం తేల్చుకోవాలనీ, కేంద్రం ప్రాజెక్టుల అమలుకు ఇచ్చే ఆర్థిక సహాయం కాక, మిగతా సొమ్మును రాష్ట్రప్రభుత్వాలు సూచుకోవలసి ఉన్నదనీ కేంద్ర ఆర్థిక మంత్రి వారికి తెలియజేసినట్లు చెప్పబడుతోంది

కర్నూలు పి టి, ఐ విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు

కర్నూలుజిల్లా లోకసేవక సంఘ కార్యదర్శి డి వి సుబ్బశాస్త్రిగారు అంతర్రాష్ట్రీయ వివాదాలకు తావు లేకుండా చేయటానికి వీలుగా నది లోయ ప్రాజెక్టులమీద అంతర్రాష్ట్రీయ అధికారాన్ని ఉద్దేశిస్తూ తీర్మానాలను కొన్ని శాసనాన్ని చేయాలనికోరారు

ఆంధ్ర ప్రజాపార్టీ సంయుక్తకార్యదర్శి ఎస్ నాగప్పగారు కర్నూలు తాలూకాలోని తుదురోరు గ్రామసమీపాన గల జాబాపురి వందల ఎకరాలను సాగుచేయుటకు చెపటానికి 70 వేల రూపాయలు అప్పు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు మరో మెమోరాండంలో ఆంధ్రలో హరిజన వసతిగృహవృత్తి విద్య పాఠశాలకయే ఖర్చులో సగం కేంద్రం గ్రాంటుగా ఇప్పించమని కోరారు

ఆంధ్రరాష్ట్ర కనుకపడిన తరగతుల సంఘ అధ్యక్షుడు ఎస్ శంకరయ్యగారు ఆంధ్రలో కనుకపడిన తరగతుల విద్య ఆర్థిక అభివృద్ధికి పూనుకోవాలని అభ్యర్థించారు త్వరలో కనుకపడిన తరగతులకు అవకాశాలను కలిగించాలన్నారు

రాజమండ్రి మునిసిపల్ కౌన్సిలు

వరదబాధితులకు యిళ్ల స్థలాలిచ్చుటకు నిర్ణయం

రాజమండ్రి జూన్ 5: ఈ పురపాలక సంఘంవారు శుక్రవారం సమావేశమై, గోదావరి వరదలో కొంపగోడిపోయినవారికి యిళ్లస్థలాల నిమిత్తం రాజమండ్రి ఆంధ్రోపకరణశిల్పి సహకారంలో రెండుఎకరాలభూమి కొనుటకు నిశ్చయించారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బాలాజీ దాసుగారు, అస్థలం, ఊటలంకోటిలింగాలపేట నిగాసులకా లేక అక్కడలైనవారికి యివ్వడానికా అని అడిగారు వివిధమైన పక్షపాతము చూపబడదని స్థలం కొన్న తరువాత అక్కడలైన పేదవారికి వారెక్కడ నివసించారు అన్న విషయంతో సంబంధంలేకుండా - యివ్వబడుతుందని చైర్మన్ జవాబిచ్చారు ఇంపీరియల్ బ్యాంకు ప్రక్కన ఒక పెట్టు కొట్టివేయడం అది రకపోకలకు అభ్యంతరం కలిస్తున్నదనే విషయంగురించి తీవ్ర చర్చ జరిగింది పెట్టకొట్టవేయాలని మొదట్లో రిక్విజిషన్ పంపిన లంకరామలింగారావు ఆ ప్రాంతంలో ప్రజలు అభ్యంతరం చెబుతున్నారు గాబట్టి, ఆరిక్విజిషన్ మీద ఏ తర్యతీసుకో కుండా ఆపివేయాలని స్థైర్యక్ కోరారు

జోసం సత్యనారాయణగారు పెట్టు కొట్టి వేయడానికి వీల్లేదని అన్నారు దేశమంతటా పన సహోత్సవాలు జరుపుతుంటే ప్రతికూలమైన పెట్టను కొట్టివేయడంలో అర్థంలేదన్నారు జిల్లా సుబ్బారావుగారు మరికొందరుసభ్యులు మాట్లాడారు అనంతరం, యీ విషయాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించే నిమిత్తం ఒక ప్రత్యేక సబ్ కమిటీని నియమించాలని నిర్ణయించారు

శ్రీ జోసం సత్యనారాయణగారి పదవుండివచ్చిన లేఖను కౌన్సిలువారు పరిశీలించి, సెం 4834 బి ట్రస్ంట ప్యాసెంజరు, 101 జాడి ప్యాసింజరు రైళ్ళ కనీసం రాజమండ్రినుండి నిజద్రోలు లైనా మూడవతరగతి పెట్టెలు ఎక్కువ చేయాలని దక్షిణరైల్వేవారిని కోరుతూ తీర్మానించారు

జోసం సత్యనారాయణగారి విజ్ఞప్తిని పరిశీలించి మున్సిపల్ మ్యూజియం గార్డెన్సులో లక్ష రూ॥ లు పెట్టి హాలుకట్టించి వాటకాల సంగీతకచ్చేరీలు జరుపుకొనుట అడ్డుకు యివ్వడానికి నిశ్చయించారు.

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పౌడర్

సచైతన్య క్లోరోఫిల్ వలని పూర్తిప్రయోజనాలను నోటికిచేకూరుస్తుంది!

సచైతన్య క్లోరోఫిల్ మాత్రమే మోకేమైనా మేలు చేస్తుంది!

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పౌడర్ సచైతన్య క్లోరోఫిలను మీ తళ్లిదుకు విడుదలచేస్తుంది పెనుపెంటి దుర్వాసనను నిర్మూలిస్తుంది—దంతక్షయాన్ని తగ్గించే క్రిములను తొలగిస్తుంది—చిగుళ్లకు పూర్తిగా రక్షణ చేకూరుస్తుంది



నోటిలో జనించే దుర్గంధాన్ని నిర్మూలిస్తుంది పూర్తిగా వెనువెంటనే పళితం ఏ పలు పరుగు పరుగా ఎక్కువసేపు ఉంచుతుంది. దంతక్షయంనుంచి రక్షణ! దంతక్షయానికి కారణమని దంతవైద్యులచే కనిపెట్టబడిన హానికర మైన అమ్లాలను తీసివేస్తుంది. చిగుళ్లను గట్టిపరుస్తుంది! మీ చిగుళ్లకు క్లోరోఫిల్ వల్ల కలిగే ప్రయోజనాలన్నింటినీ పూర్తిగా చేకూరుస్తుంది!

* నీటిలో కరగే క్లోరోఫిల్ సోడియం



పెయిన్ కిల్లర్

అర్బా తండ్రి! నేహా అంతర్వరం మండి ఎప్పుడును హింసపడకూడదు ఒక డోజ్ లేక (ఒక పూట) పెయిన్ కిల్లర్ ఎక్కి వారమందినైనవిముక్తి జేయును దీనిని సేవించుచూ పోయిన వారపూర్తిగ మాయమవును పెయిన్ కిల్లర్ పూర్తిగ వేదును నిలుపును.

మరియు జలుబు, వేదులు కడుపులోని నొప్పి పండ్ల నొప్పి మొదలగు వాటికై

PERRY DAVIS'

PAINKILLER

ఒక బాటలు ఏ మందులు దుకాణంలోనైన కొనండి

ఈరే

క్రీడారంగం

గ్లయిడింగ్ చేసిన మొదటి భారతీయస్త్రీ

న్యూఢిల్లీ, జూన్ 6 ఢిల్లీగ్లయిడింగ్ క్లబ్ సభ్యురాలు శ్రీమతి విజయా ఆప్టే నేడిక్కడ ఓంటరిగా గ్లయిడర్ ను నడిపింది ఈపని చేసిన మొదటి భారతీయ స్త్రీ ఈమె

ఈమె కూర్చుని ఉన్న గ్లయిడర్ ను ఒక విమానం 1500 అడుగుల ఎత్తున లాక్కుని వెడుతూ వదిలివేసింది అప్పుడీమె గ్లయిడర్ ను పూర్తిగా ఒక పక్కకు కొట్టించి, సురక్షితంగా కిందికి దింపింది

1500 మీ॥ పరుగులో కొత్త ప్రపంచరికార్డు

స్టాట్టన్ (యు ఎస్ ఏ), జూన్ 6 అమెరికన్ పరుగు చాంపియన్ డబ్ల్యు లాంటీ నేడిక్కడ 1500 మీటర్ల దూరాన్ని (1629 గజాలు) 3 ని 42 3 సెకండ్లలో పూర్తిచేసి, కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు ఈ సందర్భంలోనే అతడు మైలుదూరాన్ని పాలుగు నిమిషాల అరవై ఒకండులో పూర్తి చేశాడు

బ్రుసెల్స్‌లో కృష్ణన్ ఓటమి

బ్రుసెల్స్, జూన్ 6 ఇక్కడ బ్రుసెల్స్ లాన్ టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలు సెమిఫైనల్సులో భారత చాంపియన్ ఆర్ కృష్ణన్ కెనడా ప్రతినిధి ఎల్ మెయిస్ చేత ఓడించబడ్డాడు (6-4,6-2) మిక్స్‌డ్ డబుల్స్ లో కృష్ణన్ క్వార్టర్ ఫైనల్సులో ఓడిపోగా, వరేంద్రనాథ్ వరేన్ కుమార్ లు గెలిచారు

అలహాబాద్ బాలిక ఈత నైపుణ్యం

అలహాబాద్, జూన్ 6 : కాళ్లు చేతులు కట్టివేయించుకుని ఈదటంలో మీరుతా చటర్జీ అనే 16 సం॥ల పిల్ల ఈరోజు ఇక్కడ విశేష నైపుణ్యం చూపించింది ఈమె కాళ్లు చేతులు కట్టుకుని గంగాయమునా సంగం దగ్గర నుంచి యమునానదిలో 5 మైళ్లు దూరం ఎదురు ఈదింది ఈదూరాన్ని ఈమె ఉదయం 8-40 నుంచి మధ్యాహ్నం 2-45 అయిదుబప్పటికి ఈదగలిగింది

ఈమె ప్రఖ్యాత ఈతగాడు నరేన్ చటర్జీ కూతురు

ఇంగ్లండ్ - పాకిస్థాన్ మొదటి టెస్టు

లండన్, జూన్ 6: జూన్ 10 వ తేదీ నుంచి ఇక్కడ లార్డ్స్‌లో జరగబోయే ఇంగ్లండ్-పాకిస్థాన్ మొదటి టెస్టులో ఇంగ్లండ్ జట్టుకు హుటన్ (కాప్టెన్) గా ఉంటాడు

భద్రాచలం పాఠశాల విద్యార్థుల ఆటల పోటీలు

భద్రాచలం, జూన్ 6: ఈనెల 1, 2 తేదీలలో భద్రాచలం పాఠశాల విద్యార్థి సంఘం ఆధ్వర్యాన జరిగిన ఆటలపోటీలలో కిందివారు గెలిచారు

బాణంవేయుట—(1) టి జి ఎస్ సుందర్రావు (2) బి వీరయ్య

షాట్ పుట్—సుందర్రావు, పి భారతరావు

100 మీ॥ పరుగు—పి శత్రుఘ్నరావు, భారతరావు

లాంగ్ జంప్: శత్రుఘ్నరావు, (16వ 8 అం) ఎం ఎల్ ఎస్ ఆచారి

అరమైలు—భారతరావు, శత్రుఘ్నరావు, కె పి ఆనందరావు

పెనుగుడు—కె కామసుందరరావు పార్టీ

టగ్ ఆఫ్ వార్-కె కామస్వామి పార్టీ

స్యూజిలర్ షేర్న—ముల్లయ్య, కె మురళీధరరావు

2 వ తేదీన సేకాజీ క్లబ్బులో జరిగిన సభలో లేడీ ఎస్ పి పైంట్ బహుమతులు బి బి జి సుబ్బరాయుడు బహుమతులు పంచిపెట్టారు (స్వ వి)

గొల్లల గూడెంలో ఘోర హత్య

బందరు, జూన్ 8: బందరు తాలూకా పెడన గ్రామమువద్దయున్న గొల్ల గూడెంలో నున్న పైడయ్యగారి కుమారుడు వెంకట్రామయ్యను మే 30 వ తేదీ రాత్రి ఎవరో బరిసెతో పొడిచెనని వెంకట్రామయ్య వెంటనే మరణించెనని యం జగన్నాథరావుగారు జరిపిన విచారణలో తెలియవచ్చినది శవపరీక్ష పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు యం జగన్నాథరావుగారు జరిపి బలమైన గాయములవల్ల మరణించెనని తీర్పుచేశారు ఇంతవరకూ అరెస్టు లేమీ జరుగలేదు కేసు పోలీసువారు విచారణ చేస్తున్నారు

బందరు సర్కిల్ సహకార డిప్యూటీ రిజిస్ట్రార్

మదరాసు, జూన్ 7: శ్రీ వి వెంకటసుబ్బయ్యగారు (సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు, నెల్లూరు) నండి రాగానే మచిలీపట్నం సర్కిలు డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమింపబడి

Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty St, Madras.

రేడియో

బుధవారం జూన్ 9

విజయవాడ

ఉ॥ 6-55 వ్యాగతం 7 తెలుగు వా 7 15 మ మద్రాస్ బి వరె 7-30 మద్రాస్ వరె 8 ఆంగ్ల వా॥

మ॥ 1 మద్రాస్ బి వరె 1-30 ఎ వరె 1-40 హిందీ వా 1-50 తెలుగు వా 2 బి వరె 2-15 ప్రసంగం (హిం)

సా॥ 4 వాద్య సంగీతం (రి) 5-30 తిరుపతి పొన్నారావు వయోలిన్ 6 సంగీత శిక్షణ 6-15 ప్రాంతీయ వా 6 25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ కార్యక్రమం 7 తెలుగు వా 7-15 శతక పారాయణం భళిరకరిపేల్పు శతకం పి సంకట రామయ్య 7 30 మహారాజపురం విశ్వనాథ అయ్యర్ (రి) 7-45 రాష్ట్ర పరిపాలనా విషయాలు ప్రజారోగ్యము (ప్రసంగం) 8 పార్కు చెంచి (నాటిక) 8-30 భారతీయ నృత్యం (ఆంగ్లమున ప్రసంగం) ఢిల్లీ రిలే 8-50 తిరుపతి పొన్నారావు (వ) 9 ఆంగ్ల వా 9-15 జాతి కౌరాయ్ (రి) 9-30 ప్రహార సమాప్తి

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 వ్యాగతం 7 వాద్య సమ్మేళనం 7-15 తమిళ వా॥ 7-30 అర్ శారద-వీణ 8 ఆంగ్ల వా॥

మ॥ 12-30 ఎస్ రాజమ్మాళ్ (వ) 1-0 మహిళామండలి (త) 1-30 (రి) 1-40 హిందీ వా॥ 1-50 గీతమాలిక 2-0 తమిళ వా॥ 2-15 మహాభారత్ (హిం) 2-30 తమిళ కార్యక్రమం

సా॥ 4 మద్రాస్ బి వరె 4-30 పాశ్చాత్యసంగీతం 5-30 ఎ లక్ష్మి వరకు నిశాన్ 6-0 ఆంగ్ల వా॥ 6-15 ప్రాంతీయ వా॥ 6-25 చంద్రా సంపత్ 7-0 రామనాటకం (త) 7-15 తమిళ వా॥ 7-30 జంత్రపమ్మేళనం 7-45 తమిళ ప్రసంగం 8 కె సుబ్రహ్మణ్యం-వీణ 8-30 నేచురల్ ప్రోగ్రాం 8-50 మద్రాస్ బి వరె 9-0 ఆంగ్ల వా॥ 9-15 ఎస్ పి నటరాజన్ (వేణువు) 10-0 మద్రాస్ బి వరె 10-30 ప్రహార సమాప్తి

మద్రాస్ (బి)

ఉ॥ 7-0 తెలుగు వా॥ 7-15 ఉదయసంగీతం 7-30 మద్రాస్ ఎ వరె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వరె 1 (రి) 1-30 ఆంగ్లవా 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగు వా 2 గోటువాద్యము-నిలయ విద్వాంసుడు 2-30 ఎ వరె

సా॥ 1 హరిఅచ్యుత రామయ్య (గా) 4-30 ఎ వరె 5-30 ఎ వరె 6-15 ప్రాంతీయ వా 6-25 మాధవ పెద్ది సత్యం 6-30 గ్రామ కార్యక్రమం 7 తెలుగున వా 7-15 శతకపారాయణ 7-30 ఎ వరె 7-45 ఆంధ్రరాష్ట్రాభివృద్ధి ప్రణాళికలు (ప్రసంగం) కిపార్టు వెంచి (నాటిక) రచన ఆరుద్ర 8-30 టి చెల్లమ్మాళ్ 9 ఎ వరె 9-15 కరభశాస్త్రి ఘళి 10 గానవహారి 10-30 ప్రహార సమాప్తి

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ 7 తెలుగు వా 7-15 పద్మా గోపాలకృష్ణన్ 7-45 హరిఅలీ, బృందం ఖవాలి 8 ఆంగ్ల వా 8-15 హిందీ వా 8-45 ఖవాలి

మ॥ 12-30 గీతావళి 12-50 మరాఠీ వా 1 ఘజలే 1-10 (రి) 1-50 తెలుగు వా

సా॥ 5-30 గీతావళి 5-45 సంగీత పాఠశాల 6-0 హిందీ వా॥

అభివృద్ధి ప్రణాళికలకు ప్రజల సహకారం

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ భవన ప్రారంభోత్సవంలో శ్రీ గోపాలరెడ్డి ఉద్బోధ

ఏలూరు జూన్ 8 ఈనాడు కాంగ్రెసు భవన నిర్మాణం చేసినట్లే మనం మన దేశాన్నంతా నిర్మించుకోవలసి ఉంది అందుకే మొదటి పంచవర్ష ప్రణాళిక ఉద్దేశింపబడింది, మన దేశ భవిష్యత్తంతా ఈ ప్రణాళికపైనా తరువాత రాబోయే ప్రణాళికలమీదా ఆధారపడిఉంది కనుక అందరూ ఈ ప్రణాళికలు జయప్రదమయ్యేందుకు తోడ్పడాలి అని మొన్న గురువారం ఉదయం ఏలూరులో నిర్మింపబడిన "శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ కాంగ్రెసు భవన" ప్రారంభోత్సవం చేస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారన్నారు ఈ సందర్భంలో జరిగిన మహాసభకు శ్రీ దుగ్గిరాల బలరామయ్యగారధ్యక్షతవహించారు ఈ శుభ సమయంలో, జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండీ కాంగ్రెసు సేవకులు, అభిమానులు, అనేకమంది పురప్రముఖులూ వచ్చారు

శ్రీమతి మోతే సత్యవతి దేవిగారి 'వందేమాతరం' గీతాలాపంతో సభ ప్రారంభమైంది అనంతరం శ్రీమతి చుండూరు రత్నమ్మగారు జాతీయపతాకావిష్కరణం చేశారు

అనంతరం భవన నిర్మాణ కర్త శ్రీ మూల్పూరు రంగయ్యగారు భవన నిర్మాణచరిత్ర సమగ్రంగా వివరించారు మొదట్లో రాజేంద్రబాబు సంచారనిధిలో మిగిలిన 1700/-ప్రతిపదికంగా శ్రీమతి చుక్కమ్మగారు వసూలు చేసిన స్త్రీల సత్యాగ్రహనిధి రు 1500/-, శ్రీ గారపాటి చినకయ్య కుటుంబంవారి విరాళం రు 1000/-, లలో స్థలంకొన్న విషయమూ, అనంతరం కొన్న 1400 గజముల ప్రక్కనే ఉన్న 500 గజాల స్థలాన్ని శ్రీ మోతేవారి కుటుంబం విరాళంగా యిచ్చిన విషయము వారుదవారించి, భవనం నిమిత్తం తరువాత శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారికుటుంబంవారు సుమారు 6 వేలు విరాళం యిచ్చారనీ, మొత్తం తాము యిప్పటికి రు 16,908/ వసూలు చేశామనీ, ఖర్చు సుమారు 20 వేల దాకా అయిందనీ తెలిపారు భవనం నిమిత్తం విరాళమిచ్చిన వారి పేర్లను చెల్లడించారు

నిడొరియన్ గ్రే చిత్రము ఆస్కార్ వైల్డు నవలకు అనుసరణ రచనం ఇమ్మబ్రహ్మణ్యం 6-30 నాదస్వరం (రి) 6 40 స్థానిక ప్రకటనలు 6-45 పల్లె పాటలు 7-0 తెలుగు వా 7-15 గ్రామసీమ కులంతప్పు (రూపకం) బి విజయరాఘవాచారి శతకమువద్ద వేమన శతకం 7-45 కన్నడమున వా 8-0 ఖయాల్ 8-15 ఖవాలి 8-30 నేచురల్ ప్రోగ్రాం 8-50 (రి) 9-0 ఆంగ్లమున వా 9-15 ఉర్దూలో వా 9 80 పద్మా గోపాలకృష్ణన్ 10-30 ప్రహారసమాప్తి

భవనానికి చాలా సంవత్సరాల క్రిందటనే శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారే శంకుస్థాపన చేసిన సంగతి తెలిపారు

భవననిర్మాణం సాగించడంలో శ్రీ కరుదన సూర్యప్రకాశరావుగారు శ్రీ సుంకర సత్యనారాయణగారు, శ్రీ రేసుపాదంగార్లు చేసిన సహాయానికి కృతజ్ఞత తెలిపారు భవననిర్మాణానికి అభినందిస్తూ శ్రీ బి ఎస్ కుమారస్వామిరాజా, శ్రీ నీలంసంజీవరెడ్డి, శ్రీ ఎస్, బి పి పట్టాభిరామారావుగార్లు మొదలైనవారి సందేశాలు చదివి వినిపించారు

అనంతరం శ్రీ గోపాలరెడ్డిగారు భవన ప్రారంభోత్సవం జరుపుతూ యిలా చెప్పారు ఈరోజులలో ప్రతివారూ కాంగ్రెసును విమర్శించడం పరిపాటి అయింది కాంగ్రెసు ప్రభుత్వాలు ఏమి చేశాయి అని అడగడం సర్వసర్వత్రా వినిపిస్తోంది ఏమి చేసినా ఆర్థిక స్తోమతుకావాలి ఈ అర్థం ప్రజలవద్దనుండి పన్నుల రూపంగానో అప్పురూపంగానో రావాలి ఏపన్ను ఎక్కువచేసినా మన వారంతా వ్యతిరేకం వెంటనే అంధ్రోద్యమ సత్యాగ్రహాలూ చేస్తారు మనకరీ సెటిల్మెంటు కు విరుద్ధంగా శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ ప్రభృతులు చేసిన ఆందోళనవల్ల అసలు రీసెటిల్మెంటువిధానమే రద్దయింది 30 ఏండ్ల క్రింద రైతు ఏపన్ను యిచ్చేవాడో యిప్పుడూ అదే యిస్తున్నాడు యిక అప్పుల విషయం చూదాము, ఈమధ్య ఎంచవర్ష ప్రణాళిక కోసం అప్పు యివ్వవలసిందని ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి మన ఆంధ్రరాష్ట్రంలో ప్రజలు కన్నర్పిన సహకారం చాలా నిరాశజనకంగా ఉంది పన్నులివ్వరు అప్పులివ్వరు ప్రాజెక్టులూ కావాలి మద్రాసు రాష్ట్రంలో 4 కోట్లు అయిందని తెలుస్తోంది మనకెంత అయిందో తెలియదు

దేశంలో అన్ని ప్రాంతాలలో పనులు కృత సాధించ గలిగింది కాంగ్రెసు ఒక్కటే 22 రాష్ట్రాలలో కాంగ్రెసు పరిపాలిస్తోంది ఈపరిపాలన ప్రజలు యిచ్చిన ఓట్లబలం కాంగ్రెసుకు వచ్చిన మెజారిటీబలం ఏర్పడిందే కానిదౌర్జన్యం బల్ల సంపాదించినది కాదు ప్రజాస్వామిక పద్ధతులద్వారా మెజారిటీ మూలంగా చేయబడే పరిపాలనను, మెజారిటీయొక్క డిక్టేటరుషిప్పు అని ఆక్షేపించే వారున్నారు

ఈమొదటి ప్రణాళిక ప్రారంభించి 8 ఏండ్లయింది యింకా రెండేండ్లుంది తరువాత 2 వ, 3 వ పంచవర్ష ప్రణాళికలు కూడా మనం కొనసాగిస్తేగాని మనం చేయవలసిన కృషి పూర్తికాదు ఈ 15 సంవత్సరాలూ పూర్తిఅయ్యే వరకూ, మన నాయకుడు నెహ్రూయే మన ప్రధానిగా ఉండాలనీ, వారు ప్రధానిగా తమ 75 వ జన్మదినోత్సవం జరుపుకున్న విమ్మటనే వారు విశ్రాంతి తీసికోవాలని మన అందరి అభిమతమనీ అన్నారు

ఉన్న దాన్ని పంచుకుంటూమని కొందరంటున్నారు అలా చేస్తే తలకొక 40 సెంట్లు భూమి, దానికి మించిన అప్పూ వాటా క్రింద వస్తాయి అంతకన్నా భగవంతుడు మన కిచ్చిన నీటిని, భూమిని, భూగర్భసంపదనీ, విద్యుచ్ఛక్తినీ అభివృద్ధిచేసి, మన దారిద్ర్యాన్ని, పంపద వృద్ధి చేసికోవడంలో మన భవిష్యత్తు ఉంది అన్నారు

అనంతరం శ్రీ రంగయ్యగారు భవనం నిర్మించినమేస్త్రీ శ్రీ మున్న గంగరాజుగార్ని సువర్ణ ఘంటా కంకణంతో బహూకరించారు

తదనంతరం కాంగ్రెసు భవనంలో శ్రీ గాంధీజీ చిత్రపటాన్ని శ్రీ వేముల సూర్యయ్యగారు, శ్రీ మూల్పూరు రంగయ్యగారి చిత్రపటాన్ని శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు, శ్రీమతి మూల్పూరు చుక్కమ్మగారి చిత్రపటాన్ని శ్రీమతి చుండూరి రత్నమ్మగార్లు ఆవిష్కరించారు ఈ సందర్భంలో పౌరుగూరి వారికందరికీ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు అల్లూరి బాపిరాజుగారు విందు చేశారు (స్వ వి)



ప్రథమ ఆంధ్ర తోట పెంపకందార్ల మహాసభా సందర్భంగా కోడూరులో రేపు తేదీన ఏర్పరచబడిన ఫల ప్రదర్శనంలోని ఫలాలను పరిశీలిస్తున్న కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్, బి గోపాల రెడ్డి, రాష్ట్ర వ్యవసాయమంత్రి పి తిమ్మారెడ్డిగార్లు ఉన్నారు



ప్రథమ ఆంధ్ర తోటల పెంపకందార్ల మహాసభలో రేపు తేదీన కోడూరులో ఆంధ్ర వ్యవసాయమంత్రి ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం

ఆంధ్రబాలానందసంఘం

మదరాసు జూన్ 6 ఆంధ్ర బాలానంద సంఘపు జార్జిటౌను శాఖవారి యాజమాన్యమున రేపు తారీకున ఎస్ కె పి డి బాలురోన్నత పాఠశాలలో నృత్యప్రదర్శనలు జరిగినవి శ్రీమతి వి సుందరరావుగారు అధ్యక్షత వహించారు అధ్యక్షురాలు బాలానంద సంఘపు ఉన్నతమైన ఆశయాలు, ఉత్కృష్టమైన ఆదర్శాలను విస్తృతమయిన సేవాదీక్షను కొనియాడుతు బాలబాలందరు, బాలానంద సంఘంలో సభ్యులుగా చేరాలని కోరారు నృత్య, సంగీత ప్రదర్శనలలో పాల్గొనిన బాలలను అభినందించి బాలబాలందరు అట్టి ప్రదర్శనలలో పాల్గొనవలయునని ఉద్బోధించారు శ్రీమతి ఇ కమలాదేవిగారి వందన సమర్పణలతో సభ ముగిసింది

బొంబాయిమార్కెట్

బొంబాయి, జూన్ 7 ఇవాళ్టి బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి

పండి (100 తు)	158-6-0
బంగారం (1 తు)	86-15-0
పాదరిక్	59-4-0

కలకత్తామార్కెట్ ధరలు: 157-14-0 86-4-0, 58-8-0

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 7:

ఓంగారు-సండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-8 ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో సహా రు. 60 0-0
పెట్లాబంగారం తులం రు 88 మిగిలి
మూడ బంగారు రు. 87-0-0
సీమవెండి తులం100కి రెడి రు 161-0-0
చిల్లర ధర రు. 1-11-0

వేరుశనగ

(531 పౌ॥ 1-8 ఎక్సుతోసా గిడ్డంగులు మెషిన్-సేల్సుటాక్సుతో సహా) రు 141-148-0-0
వేరుశనగనూనె ఎక్సు పెల్లర్ శిలో 8% (500పౌ) రెడి చిల్లరధర రు. 257-0-0
కొబ్బరికాయ నూనె (87½ పౌనులు)
అంబుమార్కు రు 80-0-9
ఎం ఎస్ బ్రాండ్ డబ్బా 80-0-9
రాలా బ్రాండ్ రు 29-8-9

ఆముదము

50½ పౌనులు గల టారువ ఒకటికి
తిరుపత్తూరు రు. 205-0-0
వేలూరు జూనియర్ బ్రాండ్ 87½ పౌ 16-0-9

పండదార

ఫాస్ఫోరస్ (224 పౌ) 86-8-9
స్పానిష్ (182 పౌ) 49 8-9

తాడేపల్లిగూడెంలో ధాన్యం బియ్యం ధరలు

తాడేపల్లిగూడెం, జూన్ 6 ఈవేళ యిక్కడి ధాన్యం, బియ్యం ధరలు యీ విధంగా ఉన్నవి

ధాన్యం (166 పౌన్లు బస్తా)

అక్కుమ్మి	20-8-0
బసంగి	19 0 0
గరికెసన్నాలు	19-0-0
వల్లాట్లు (దాళ్వా)	16 8-0
కృష్ణకాటుకలు	20 12-0
సన్నకృష్ణకాటుకలు	21-0-0
బంగారుతీగెలు	21-8-0
కిచిలీసాంబాలు	21-8-0

బియ్యం (164 పౌన్లు బస్తా)

అక్కుట్లు రు	30-8-0
గరికెసన్నాలు	28-0-0
కృష్ణకాటుకలు	88-0-0
సన్నకృష్ణకాటుకలు	88-8-0
బంగారుతీగెలు	85-0-0
కిచిలీసాంబాలు	84 0-0

బియ్యం (యెసుమతి) సంచితో ప్యాక్షు 164 పౌన్లు ఇతరరాష్ట్రాలకు యెసుమతి పర్ చార్జితో సహా

అక్కుట్లు	82-8-0
గరికెసన్నాలు	29 0 0
వల్లాట్లు (దాళ్వా)	27 0 0
కృష్ణకాటుకలు	84-8-0
సన్నకృష్ణకాటుకలు	85 0-0
బంగారు తీగెలు	88 0-0
కిచిలీసాంబాలు	86-0-0

ఉప్పుడు బియ్యం: (యెసుమతి) సంచితో ప్యాక్షు 164 పౌన్లు ఇతరరాష్ట్రానికి పర్ చార్జితో సహా

అక్కుట్లు	82-8-0
గరికెసన్నాలు	82-0-0
వల్లాట్లు (దాళ్వా)	82-0-0
బంగారు తీగెలు	87-8-0

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సురెన్సు సొసైటీ లిమిటెడ్

5 & 6 మౌంట్ రోడ్, మదరాసు - 2

1932 నుండి 1954 వరకు ఈ సొసైటీ ప్రెసిడెంట్లు

1	శ్రీ వి రామదాసు పంతులు	ఫౌండర్ ప్రెసిడెంటు	1932 నుండి 1941
2	,, పి ఎస్ కుమారస్వామిరాజా	(ప్రస్తుత ఒరిస్సా గవర్నరు)	1941 నుండి 1946
3	,, వి వియ్యన్న పంతులు		1946 నుండి 1949
4	,, వి పార్థసారథి		1949 మే నుండి



సౌత్ ఇండియా కో ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్, 1932 జనవరి 6 వ తేదీన రిజిష్టరు కావబడినది ఈ సంస్థకు ప్రథమ అధ్యక్షులు కీ॥శే॥ శ్రీ వి రామదాసు పంతులుగారు వీరి దూరదృష్టి, ఉత్సాహము యీ సంస్థ స్థిరపడుటకు చాల సహకరించినవి

భీమా విధానములో యీ సహకారపద్ధతిని ప్రవేశపెట్టినవారు, దీనియొక్క సాధకబాధకములు గుర్తించి పొరబాటుపడలేదు రైతులకు ఋణాలు యిచ్చేందుకు జాయింటుస్టాకు కంపెనీలు, పావుకోర్లు వున్నాకూడా కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు యెంత అవసరమో, పరకలు విక్రయించుటకు పెద్ద వర్తకులున్నా, కో-ఆపరేటివ్ స్టోర్సులు యెంత అవసరమో అలాగే యిదికూడా అవసరం చేసేపని ఒకటైనా పెట్టుబడిదారులకి, కో-ఆపరేటివ్ సంఘములకు, ఉద్దేశ్యాలు వేరు వేరు కాబట్టి పై సంస్థల అవసరం కలిగింది

ఈ సొసైటీ ముఖ్యంగా గ్రామీణుల అవసరాలు తీర్చేందుకని రిజిష్టరుకావబడినది తమ ప్రారంభోపన్యాసంలో అప్పటి రిజిస్ట్రారు ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ శ్రీ డి ఎన్ స్ట్రాతీ ఐ సి ఎస్ యీ ఎంప్లాయీస్ వ్యాపారం సుఖంగా సాగుతుందనియు, యెంతో ముందుకు రాగలదని కొనియాడినట్లు వివరించినారు

ప్రారంభంలో ఈసంస్థ వాటా ఒకటికి రు 1/- వంతువగల 10 లక్షల వాటాలతో రు 10 లక్షల ఆథరైజ్డ్ షేరు కాపిటలుతో ప్రారంభింపబడినది కో ఆపరేటివ్ సంస్థలుకూడా యిందులో మెంబర్లుగా చేరవచ్చును. ప్రతి పాలసీదారు యిందులో వాటాదారే ఒక వ్యక్తిగాని సంస్థగాని 1000 వాటాలవరకు తీసికొనునట్లు పరిమితము చేయబడినది ఈ సంస్థ ఇండియా యూనియన్‌కు పరిమితమై యున్నది ప్రస్తుతం యొక్కడ నున్నా కొరతీయులు యిందులోచేరి తమ జీవితముల భీమా చేయవచ్చును ఇది సహకార సంస్థకాబట్టి ఇన్సురెన్సు అక్షు సమపరించి రు 1,000/- లకు తక్కువ పాలసీలుకూడా జారీచేయ వచ్చినవి అయితే ఒక జీవితముమీద రు 15,000/- పైగా భీమాచేయ వీలులేదు 1000/-ల కంటె తక్కువ పాలసీలు యీ సంస్థ యివ్వకలుగుటచే, పేదలగు శుద్ధతరగతివారు, ప్రాథమిక పాఠశాలల వుపాధ్యాయులు, నేతగాండ్రు, రైతులు వగైరాలవంతో సహకరించగలదు

ఈసంస్థ ప్రస్తుత ఆర్థికవృద్ధి దృష్ట్యా దీని వ్యవసాయదారుల ఆదర్శములు, ఉద్దేశ్యములు ఫలించినాయి ప్రారంభంలో మొట్టమొదటి అవాంతరాలు వచ్చినా వానిని అధిగమించి రు 2½ కోట్ల జీవిత భీమానిధి దేర్పరుచుకోగలిగింది ఇంతేగాక బాల్యవివాహ అయినపుడల్లా పాలిసీదారులకు బోనస్ యిచ్చింది యుద్ధకాలంలో గూడా బోనస్ యివ్వగలిగినది

మన దేశంలో యిటువల కో ఆపరేటివ్ క్రెడిట్, మరియు క్రెడింగు అవసరం యెంతైనా గుర్తింపబడ్డాయి ఇందులో మొదటికి రైతులకు సరళమైన పద్ధతులలో ఋణాలిచ్చుటకు చాలా అవసరమైంది అలాగే ఈ సంస్థకూడా

ఈ సంస్థ ఆస్తులు రు 1,25 87,000 కో 22 09 800 కో ఆపరేటివ్ బ్యాంకు మార్టిగేజ్ బ్యాంకులు డిపెంచర్లు రూపంగా 20,54,072 కోఆపరేటివ్ మార్టిగేజ్ బ్యాంకులకు పెట్టుబడిగా యివ్వబడియున్నది

ఈసంస్థ భీమా వ్యాపారంలోని ప్రతి ఉత్పత్తుమైన విధానమును ప్రజలకు సమ రిస్తున్నది ఇటీవల తగ్గించబడిన ప్రీమియంరేట్లు ప్రతిపాలసీదారుకు ఎప్పుడు యిస్తూండే బోనసున్నూ, ఆయా రెంటికలవ ముఖ్యంగా యీ సంస్థ యొక్క ప్రీమియం రేటు భీమా చేసేవారికిచాలా అనుకూలం కాబట్టి భీమాచేయు వ్యక్తులు, తమ నిల్వలను అభివృద్ధిచేసికొనుటకు, తమ జీవితప్రమాదములకు తగిన రక్షణ పొందుటకు ఈ సంస్థ చేతలను పొందగలరని ఆశింపబడుచున్నది

1953 డిసెంబరు 31 తేదీనాటికి అంకెలు:

జీవిత భీమా నిధి:	రు 1,24,71 878
ప్రీమియం రూపం ప్రథమ వంతి: రీన్యూయల్సు	రు 24,18,627
అమలులోనున్న వ్యాపారము:	పాలిసీల సంఖ్య 84050
దాని విలువ	రు 4,48,80,898 15-0

బాల్యుయేషన్ ఫలితములు

		ప్రతి రు 1000 లకు బోనసుగా యిచ్చినది
వంతి	మిగులు తేలినది	
1936 రు	39 286-12- 6 పూర్తిజీవితం	రు 15, ఎండోమెంటు రు 10
1940 రు	3,449- 7- 9	
1945 రు	2,00,000- 0- 0 పూర్తిజీవితం & ఎండోమెంటు	రు 6
1948 రు	2,91 298- 0- 0 పూర్తిజీవితం	రు 8 ఎండోమెంటు రు 6
1950 రు	8,80,220- 9-11 పూర్తిజీవితం	రు 10, ఎండోమెంటు 7 8 0
1952 రు	4,81,678-12- 2 పూర్తిజీవితం	రు 12, ఎండోమెంటు రు 10



బోర్డు ఆఫ్ డైరెక్టర్లు

1 శ్రీ వి పార్థసారథి, బి ఏ, బి ఎల్, ప్రెసిడెంటు
2 ,, పి కస్తూరిపిళ్లై, వైస్ ప్రెసిడెంటు
3 ,, కె కృష్ణమూర్తి, బి ఏ, బి ఎల్,
4 ,, జి ఏ రామస్వామి రెడ్డి, బి ఏ, బి ఎల్,
5 ,, కె వెంకటరత్నం, బి ఏ, బి ఎల్,
6 ,, పి కాలియప్ప గౌండర్, బి ఏ, బి ఎల్,
7 వి కోదండరామరెడ్డి
8 డాక్టర్ కే సుబ్బరాయుడు
9 శ్రీ వి జగ్గరాజు
10 శ్రీ ఆర్ కే వెంకటస్వామి నాయకర్
11 జి ఎం హీరూచలపతి

కార్యదర్శి-శ్రీ వి వెంకటచలం, ఎం ఏ, బి ఎల్,

బ్రాంచీలు

పి పి వి బిల్డింగ్సు, ఇన్సెనుపేటు, రాజమండ్రి | కె, గోపాలపురం, కోయంబత్తూరు | ఎం డి పి పి బ్యాంకు బిల్డింగ్సు, మదురై | మంజకుప్పం, కడలూరు, (N T) | శ్రీ బాగ్, అనంతపురం | 37, విధానసభ మార్గ్, బెంగ్ | కందుకూరు, నెల్లూరు | రైయాగవర్ రోడ్, విజ్జపూర్, కాంపెడ్‌పూర్ | పెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్సు, సుల్తాన్ బజార్ హైదరాబాద్ (ద)